స్థాపితము 1928 రిజిస్టరు నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

పాకిస్తాన్‌తో ఆఫ్గన్ దౌత్యసంబంధాల రద్దు

కరాచీ, సెప్టెం 6: పాకిస్తాన్‌తో దౌత్యసంబంధాలను ఆఫ్‌గన్ ప్రభుత్వం నేడు తెగత్రెంపులు చేసుకోడంతో ఉభయదేశాల మధ్య విభేదాలు తారస్థాయికి వచ్చినట్లయింది. ఆఫ్‌గన్ ప్రభుత్వం తమ వారిని సరిగా పనిచేయనివ్వడంలేదన్న సాకుతో పాకిస్తాన్ ఆఫ్‌గనిస్తాన్‌లోని తన ఏజన్సీల్ని మూసివేసింది. పాకిస్తాన్‌లోని ఆఫ్‌గన్ ఏజన్సీల్ని మూసివేయాలని కోరింది కూడా. ఈ నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలన్న ఆఫ్‌గన్ అభ్యర్థన నిరాకరింపబడడంతో నేడు ఆఫ్‌గన్ ప్రభుత్వం దౌత్యసంబంధాలు త్రెంపుకుంది. ఈ "తీవ్ర" చర్యపట్ల పాక్ ప్రభుత్వం విచారం వెల్లడించింది. ఆఫ్‌గనిస్థాన్‌లో పాక్ ప్రయోజనాల రక్షణకు బ్రిటన్ నేడు బాధ్యత తీసుకుంది.

ఎన్నికల ప్రచార, అనర్హతల బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెం 6: జాతి, మత, కుల, వర్గ, భాషా ప్రాధాన్యాల్ని విద్వేషాల్ని చూపి ఫలానా వారికే ఓటు వేయాలని ప్రచారం చేసేవారిని పోటీకి అనర్హులుగా చేసే ప్రజాప్రాతినిధ్య సవరణ బిల్లును నేడు రాజ్యసభకూడా ఆమోదించింది. లోకసభ యీవరకే ఆమోదించిన యీ బిల్లు రాజ్యసభ సెలెక్టు కమిటీకి నివేదించబడాలన్న భూపేష్‌గుప్త తీర్మానం వీగిపోయింది. లోకసభ సెలెక్టు కమిటీ పరిశీలించిన యీ బిల్లును సమయం లేనందుననే రాజ్యసభ సెలెక్టు కమిటీకి పంపజాలక పోతున్నామనీ దీన్ని వేరుగా భావించరాదనీ న్యాయమంత్రి శ్రీ సేన్ అన్నారు.

సంపుటి: 14 సంచిక: 234 :: హైదరాబాద్, గురువారము 7 - 9 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

అగ్రనాయక సంధానకర్తగా వచ్చిన నెహ్రూకు మాస్కో స్వాగతం

హైదరాబాద్, నిజాంబాద్ నగరాలకు చెందిన 12 ప్రజాసంస్థలు బాకారములో హైదరాబాద్ మేయర్ శ్రీరామమూర్తినాయుడుకు, డిప్యూటీ మేయర్ శ్రీవెంకటేశంకు 4 వ తేదీన సన్మానంచేశాయి. సన్మాన పత్రాన్ని శ్రీరాఘవరెడ్డి సమర్పించారు. శ్రీ బి. రాజయ్య అధ్యక్షతవహించారు. శ్రీఆర్. పోచయ్య, శ్రీ ఆర్. ముత్యాలు యీసందర్భమున ఉపన్యసించారు.

ఆర్.టి.సి. సిబ్బంది జీతాల స్కేళ్లు

పరిశీలనకు వేతన నిర్ణయ సంఘ నియామకం

హైదరాబాద్, సెప్టెంబర్ 6

ఆర్. టి. సి. ఉద్యోగుల జీతాల స్కేళ్ళను గురించి పరిశీలన జరుపుటకై రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ యిటీవల శ్రీభగవాన్‌దాస్ అధ్యక్షతన ఒక వేతన నిర్ణయ సంఘాన్ని నియమించినది. ఈవేతన నిర్ణయ సంఘం సంస్థలోని గెజిటెడ్ ఉద్యోగుల జీతాల విషయం పరిశీలించదని తెలుస్తున్నది. ఈసంఘం తన విచారణ నివేదికను వచ్చే నవంబరులోగా అందచేస్తుంది. ఆర్.టి.సి. ఉపాధ్యక్షులు, ఆర్థికశాఖ కార్యదర్శి యం. ఏ. అబ్బాసి, మహబుద్దీన్ అహ్మద్‌ఖాన్ ఎం. ఎల్. ఏ. శ్రీతేర్ పై ల్వేబోర్డు ప్రతినిధి యీ సంఘంలో సభ్యులుగా వున్నారు.

సిబ్బందిపై చర్యకు సంబంధించిన వార్తా ఖండన

ఆర్.టి సి.లో జరిగిన అవకతవకలు కారణంగా కొంతమంది ఉద్యోగులపై చర్యతీసుకోబడిందని, స్థానికపత్రికలో ప్రచురించినవార్తనురోడ్ రవాణాసంస్థ వైస్ చైర్‌మెన్ శ్రీ యం. పురుషోత్తం పాయ్ ఖండించారు. ఇంతవరకు అలాంటి చర్య యెవరిమీద తీసుకోలేదని దానిని గురించి దర్యాప్తు సాగించుటలేదని ఆయన వెల్లడించారు.

రాగానే కుశ్చేవ్‌తో చర్చలు ప్రారంభం

అంతర్జాతీయ శాంతికి ప్రయోజనకారిగా ఇండియా-రష్యా సత్సంబంధాల అభివృద్ధికి రష్యా ప్రధాని ఆకాంక్ష

మాస్కో, సెప్టెంబర్ 6

బెల్‌గ్రేడ్ సమావేశం విజ్ఞప్తిపత్రాన్ని వెంటపెట్టుకొని మునుపే నిర్ణీతమైన తన కార్యక్రమం ప్రకారము ఆరేళ్ల పిమ్మట మళ్లీ మాస్కోకు వచ్చిన భారత ప్రధాని శ్రీనెహ్రూకు అశేష ప్రజానీకం, రష్యాఅధ్యక్షుడు బ్రెజ్నేవ్, ప్రధానికృశ్చేవ్‌లు మహోన్నత స్వాగతమిచ్చారు. నెహ్రూతో తన చర్చలు ప్రపంచదేశాల శాంతి ప్రయోజనాలకు మార్గాన్ని సుగమంచేయడానికై ఇండియా-రష్యాల సత్సంబంధాల అభివృద్ధికి దోహదమౌతాయని ఆశిస్తున్నట్లు కృశ్చేవ్ తన స్వాగత ప్రసంగంలో అన్నారు.

బెల్‌గ్రేడు నుండి నేడు ఘనా అధ్యక్షుడు నుక్రుమా ముందుగా మాస్కో చేరాడు. ఆయనకు స్వాగతమివ్వబడిన తర్వాత కృశ్చేవ్ విమానాశ్రయములోనే నుక్రుమాతో 35 నిముషాలు చర్చించాడు. నుక్రుమా తన భార్యను కలిసే నిమిత్తము క్రిమియాకు వెళ్ళిపోతున్నందున తిరిగి కృశ్చేవుతో చర్చలకు ఏర్పాటేమీ జరుగలేదు. నుక్రుమా విమానాశ్రయము నుండి బయలుదేరిన పిమ్మట నెహ్రూ ప్రయాణము చేసిన విమానం దిగింది. ఈలోగా నుక్రుమా స్వాగతానికయి ఎత్తబడిన ఘనా పతాకాల్ని దింపి విమానాశ్రయములో భారత పతాకాలు ఎత్తారు.

ప్రధాని శ్రీ నెహ్రూ హిందీలో ప్రసంగిస్తూ తాను మునుపువచ్చినప్పటికీ యిప్పటికీ రష్యాలో జరిగిన మార్పుల్ని అవగాహన చేసుకోడానికి అంతర్జాతీయ వ్యవహారాలపై కృశ్చేవుతో చర్చలుజరిపే అవకాశాన్ని వినియోగించుకోడానికి మాస్కో రాగలిగినందుకు హర్షము ప్రకటించారు. ఉభయదేశాల జాతీయ గీతాలాపనలతో నెహ్రూ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

"స్వాగతం", "స్నేహభారతం ప్రధానికి అభినందనలు", "హిందీ రూసీ భాయిభాయి" వంటి నినాదాల తోరణాలతో నగర ప్రాంతాలన్నీ అలంకరింపబడ్డాయి.

స్వాగతానంతరం నెహ్రూ, కృశ్చేవ్‌లు ఒక కారులో బయలుదేరి వెళ్ళారు. శనివారంనాడే మాస్కో నుండిబయలుదేరవలసిఉన్నశ్రీనెహ్రూ యీ సాయంత్రమే మొదటి పర్యాయము కృశ్చేవ్‌ను కలిసి చర్చలు ప్రారంభించారు. ఈ రాత్రికి క్రెమ్‌లిన్‌లో జరిగిన గౌరవ విందుకు హాజరయ్యారు.

ప్రపంచ శాంతి లక్ష్యంతో కెన్నడీ-కృశ్చేవ్ సమావేశం

ఏదేశమూ అణ్వస్త్ర ప్రయోగాల్ని పునః ప్రారంభించరాదని తటస్థరాజ్యాల విజ్ఞప్తి

బెల్‌గ్రేడ్ సమావేశ సమాప్తి

బెల్గ్రేడ్, సెప్టెం 6

ప్రపంచంలో శాంతిని నెలకొల్పుటకు అమెరికా ప్రెసిడెంటు కెన్నడీ, రష్యాప్రధాని కృశ్చేవ్ సమావేశమై చర్చలు జరుపాలని 5 రోజుల చర్చల పిమ్మట నేడు సమాప్తమైన 25 తటస్థ దేశాల సమావేశము అభ్యర్థించింది. అణ్వస్త్ర ప్రయోగాలను యేదేశమూ పునః ప్రారంభించగూడదనీ, యికపై ప్రయోగాలకు పూర్తిగా స్వస్తిచెప్పాలనీకూడా తటస్థ నాయకులు ఒక ప్రకటన చేస్తూ అభ్యర్థించారు.

వారము రోజుల్లోనే రష్యా మూడోసారిఅణ్వస్త్రములను ప్రయోగించిన తర్వాత అమెరికా కూడా ప్రయోగాలు పునః ప్రారంభించనున్నట్లు కెన్నడీ ప్రకటించిన కొన్ని గంటల్లోనే తటస్థ దేశాల నాయకుల ప్రకటన (14 పేజీలు) వెలువరించబడింది.

కెన్నడీ, కృశ్చేవ్‌లు ఎక్కడ సమావేశం కావలసింది బెల్‌గ్రేడ్ సభ సూచించలేదు. కాని తమ రాజధాని ఆశ్రయంలో సమావేశం కావలసిందని ఘానా అధ్యక్షుడు నేడు ప్రసంగిస్తూ సూచించాడు.

అన్ని విధాల మారణాస్త్రాల ప్రయోగాలకు స్వస్తిచెప్పుటకు ఒక ఒడంబడిక కుదుర్చుకోవాల్సిన అవసరముందని సమావేశము అభిప్రాయపడ్డది. ఈ ఉద్దేశాన్ని మదిలో నుంచుకొని యిద్దరు అగ్రనాయకులు సంపూర్ణ నిరాయుధీకరణ భాగమ్‌గానో లేక ప్రత్యేకముగానో చర్చలు శీఘ్రముగా జరుపాలని ఆలోగా అణ్వస్త్ర ప్రయోగాలపై నిషేధము విధించాలని అభ్యర్థించబడింది.

సమావేశము రెండు ప్రకటనలను విడుదల చేసింది. మొదటి ప్రకటన ద్వారా యుద్ధప్రమాదాలను వివరిస్తూ అగ్రనాయకులు శాంతిని నెలకొల్పాలని అభ్యర్థించింది. వలస రాజ్యతత్వాన్ని త్వరగా నశింపజేయాలనీ ప్రచ్ఛన్నయుద్ధము లేక యుద్ధము తప్పనిసరియను భావన సరికాదని, యుద్ధాన్ని అరికట్టుటకు శాంతియుత సహజీవన సిద్ధాంతమే శరణ్యమని, అంతర్జాతీయ సంబంధాల విషయంలో ప్రతిదేశానికి స్వేచ్ఛ యుండాలని తటస్థరాజ్యాలు ఒక కూటమిగా ఏర్పడవని, అగ్రరాజ్యాలు సంప్రదింపుల ద్వారా సమస్యలను తీర్చాలని, అల్జీరియా ప్రజల పోరాటము న్యాయమైనదని, అంగోలాలో రక్తపాతాన్ని అరికట్టి వారికి స్వరాజ్యాన్ని ప్రకటించాలని, టునీషియా భూభాగం నుండి తక్షణమే ఫ్రెంచి సైన్యాలు ఉపసంహరింపబడాలని, జాతివిచక్షణకు స్వస్తిచెప్పాలనిరెండవ ప్రకటనలోకోరబడింది. పాలస్తీనాపై సమితిచేసిన నిర్ణయాలను అమలు పరచాలని, గ్వాంటానామోలో అమెరికా స్థావరముండుట క్యూబాహక్కులకు భంగకరమని, ముందునిరాయుధీకరణ చర్చలు జరిగిన తటస్థరాజ్యాలకు స్థానమీయాలని అభివృద్ధిచెందని ప్రాంతాల అభివృద్ధికై ఒక నిధి నేర్పాటుచేయాలని, వైనాను సమితిలో చేర్చుకోవాలని, సమితి ఆర్థిక సాంఘిక కౌన్సిల్ సభ్యత్వాన్ని హెచ్చించాలని కూడ రెండవ ప్రకటనలో కోరుట జరిగింది. ఈ ప్రకటనపై 25 రాజ్యాల నాయకులూ సంతకాలుంచారు. నేడే టిటో వీటిని రష్యా, అమెరికా రాయబారులకు అందించాడు.

బెర్లిన్, జర్మనీ సమస్యలలో బల ప్రయోగానికి పూనుకోరాదని సమా

(చివరి పేజి చూడుడు.)

మూడో ప్రణాళికలో తెలంగాణకు 38 శాతం కేటాయింపు

ప్రణాళికామంత్రి శ్రీపి.రంగారెడ్డి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 6

"రాష్ట్ర తృతీయ ప్రణాళిక రచనలో తెలంగాణాప్రాంతపు ప్రత్యేక అవసరాలు గుర్తించబడినవి అదే విధంగా రాయలసీమ, విశాఖ, శ్రీకాకుళంవంటి వెనుకబడిన జిల్లాల అవసరాలు కూడా పరిశీలించడం జరిగింది. మొత్తము రు. 805 కోట్లలో తెలంగాణాకు రు. 116.20 కోట్లు-అంటే 38 శాతం కేటాయించబడింది. జనాభా ప్రాతిపదికనుబట్టి చూస్తే తెలంగాణాకు 34 శాతం మాత్రమే లభిస్తుంది" అని యీ రాత్రి హైదరాబాద్ రేడియో కేంద్రం నుండి ప్రసంగిస్తూ ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి వెల్లడించారు.

ప్రతి వ్యక్తీ దేశ సౌభాగ్యానికి అంకితమై పనిచేయాలనీ తక్షణావసరాలను గుర్తించి త్యాగ దీక్షతో కృషిచేస్తే లక్ష్యాల సాధన భారతీయులకు భారమైన పనికాదనీ ప్లానింగ్ కమిషన్ కావించిన విజ్ఞప్తిని పునరుద్ఘాటిస్తూ శ్రీపి రంగారెడ్డి తృతీయ ప్రణాళిక విజయానికి పాటుపడవలసిందని ప్రజలందరినీ అభ్యర్థించారు.

మురికిపేటల నిర్మూలనకై కేంద్రం నుండి 67 లక్షలు

మూడో ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు అందగలవని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ సెప్టెం, 6

మురికిపేటల నిర్మూలన పథకము నిర్వహణకుగాను ఆంధ్రప్రదేశ్‌కు తృతీయ ప్రణాళికా కాలములో రు. 89 లక్షలు కేటాయించబడవచ్చును. అందులో కేంద్ర సహాయం రు. 67 లక్షలు. మిగిలినది రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి.

ఈవాళ లోకసభలో శ్రీ ఎం.వి. కృష్ణారావు అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ ఈ విషయం తెలియజేశారు.

మురికిపేటల నిర్మూలనకు ఆరు పెద్ద నగరాలున్న రాష్ట్ర ప్రభుత్వాలకూ, కేంద్ర పాలిత ప్రాంతాలకూ 1961-62 లో దాదాపు రు. 350 లక్షలు కేటాయించ బడవచ్చునని కేంద్ర నిర్మాణాలు, గృహ నిర్మాణాల సరఫరా శాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చందా యీవాళ లోకసభలో శ్రీ తంగమణి అడిగినప్రశ్నకు సమాధానం చెప్పారు.

రాష్ట్రాలవారీ కేటాయింపులు (లక్షల రూపాయలలో): గుజరాత్-

వెనుకబడిన తనము ఆధారముగా రిజర్వేషన్లు ఉండాలని తాను భావిస్తున్నానని నేడు రాష్ట్ర వైద్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు విలేఖరులకు చెప్పారు. తాను ప్రభుత్వ విధానానికి వ్యతిరేకమైన అభిప్రాయాన్ని వెల్లడించినట్లు ముఖ్యమంత్రి ఎందుకు భావించారో తన కర్థము కాలేదని ఆయన ప్రస్తావించారు.

ఇటీవల ఒక సభలో మంత్రులు శ్రీ పి. వి. జి రాజు, శ్రీ చంద్రమౌళి వెల్లడించిన అభిప్రాయాలపై ముఖ్యమంత్రి ఆక్షేపణ తెలిపిఉన్న అంశము పాఠకులెరిగినదే.

ఉద్యోగాల్లోగాని ఉద్యోగుల ప్రొమోషన్లలో గాని రిజర్వేషన్లు ప్రస్తావన తాను చేయనేలేదని కూడా శ్రీ పి. వి. జి. రాజు తెలిపారు. రిజర్వేషన్ల ద్వారా కులతత్వము తొలుగుతుందని తాను భావించడములేదని కూడా ఆయన అన్నారు.

ఉప రాష్ట్రపతి విజ్ఞప్తికి తారాసింగ్ తిరస్కృతి

ప్రభుత్వం ఏర్పరచే ఉన్నతాధికారసంఘంగురించి హామీ యిచ్చినప్పటికీ వైముఖ్యం

అమృత్‌సర్, సెప్టెంబర్ 6

సిక్కులపట్ల పక్షపాత వైఖరి అవలంబించబడిందని చేయబడిన ఆరోపణలను విచారించుటకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రతిపాదించిన ఉన్నతాధికార సంఘం యేపక్షానికీ చెందనట్టియు, స్వతంత్ర భావాలు కలిగినట్టియ వ్యక్తులతో కూడియుంటుందని హామీనిస్తూ ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ మాస్టర్ తారాసింగ్‌కు దీక్షను విరమించాల్సిందిగా ఒక సందేశ మంపగా దాన్ని కూడా తారాసింగ్ తిరస్కరించాడు.

గత మూడు రోజుల్లో మూడు పర్యాయాలు ఉపరాష్ట్రపతిని కలిసిన బౌద్ధ భిక్షువు శ్రీచమన్‌లాల్ ద్వారా యీ సందేశమంపబడిందట.

ఈఉదయం గంటసేపు తారాసింగుతో మాట్లాడిన చమన్‌లాల్ తన ప్రయత్నం విఫలించినట్లు డా॥ రాధాకృష్ణకు తంతి నిచ్చారు. పంజాబీ సూబాను మధ్యవర్తిత్వానికే వదలాలని తారాసింగ్ అంటున్నాడట.

శ్రీ చమన్‌లాల్ గతరాత్రి ఇచటికి రాగానే విలేఖరులతో మాట్లాడుతు సిక్కులతోసహా సమస్త జాతికి నమ్మకము ఉండునట్టి గొప్ప వ్యక్తులను నెహ్రూ ప్రతిపాదించిన సంఘములో చేర్పుట జరుగుతుందని తారాసింగుకు హామీనిచ్చుటకు ఉపరాష్ట్రపతి తనను అంపినట్లు చెప్పారు. ఉన్నతాధికార సభ్యులు పార్టీలతోగాని, ప్రభుత్వంతోగాని సంబంధములేనివారై యుంటారు. వాని సూచనలు తారాసింగ్‌కు నచ్చకపోయినచో ఆయన తిరిగి నిరాహార దీక్ష సాగించుటకు స్వేచ్ఛ యుంటుందనికూడ ఉపరాష్ట్రపతి చెప్పారట.

తారాసింగ్ దీక్షను విరమించిన అకాలీల కోర్కెలు కొన్నిఅంగీకరింపబడి వారికి సంతృప్తి కలిగించబడుతుందని, దీక్షా విరమణ కిష్టపడిన ఉపరాష్ట్రపతి హామీలను వ్రాతమూలకముగా అందజేస్తానని, ఢిల్లీలో రాష్ట్రపతిని, మొరార్జీ దేశాయిని, లాల్ బహద్దర్ శాస్త్రిని కలిసి చర్చించుట కూడా జరిగిందని శ్రీ చమన్‌లాల్ చెప్పారు.

డా॥ రాధాకృష్ణ సందేశాంశం గౌరవప్రదంగా సహేతుకంగా ఉందనీ దాన్ని నిరాకరించినందున తాను కూడా ప్రయత్నం విరమిస్తున్నాననీ చమన్‌లాల్ అన్నారు.

నెహ్రూ ప్రతిపాదించిన సంఘానికి పంజాబీసూబా కోర్కెను పరిశీలించాక్కు ఉంటుందా? అను అంశము గత కొన్ని రోజులనుండి అకాలీదళ కార్యవర్గముచే చర్చింపబడుచున్నది. సిక్కులపట్ల పక్షపాత వైఖరి అవలంబించబడిందని చేయబడిన ఆరోపణలను పరిశీలించుటకు సంఘ ముద్దేశించబడింది. సిక్కులపట్ల యున్న పక్షపాత వైఖరి వారికి భాషారాష్ట్రాన్ని ఇవ్వకుండుటే యీ విషయాన్ని కమీషన్ పరిశీలించ వీలుందా? అని ఒక వర్గము అనుమానపడింది. కాని తారాసింగ్ యీ అనుమానాన్ని ఖండించారు.

కమీషన్‌లో ఉభయపక్షాల వారూ ఉండి దాని నిర్ణయానికి ఉభయపక్షాల వారూ తల ఒగ్గేట్లయితే యీ ప్రతిపాదన ఆమోదనీయమేనని అకాలీ వర్గాలలో ఒక అభిప్రాయం ఏర్పడుతున్నట్లు కూడా తెలుస్తున్నది.

కైరాన్ హత్యకై కుట్టచేశాడనే అభియోగంపై ఒక వ్యక్తి అరెస్టు

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్‌ను హత్యచేయుటకు కుట్రచేశాడనే అభియోగముపై జాండియాలా పోలీసుస్టేషన్ సరిహద్దులోని మొహకంపూర గ్రామవాసి మహాన్ సింగ్‌నుఅమృత్సర్ జిల్లాపోలీస్ నిన్న అరెస్టు చేసింది. మహాన్ సింగ్‌ను జిల్లా మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 15 రోజులు పోలీసు ఆధీనంలో నుంచుకొని యింకా పరిశోధన జరుపుటకు ఉత్తర్వు చేశారు.

ఆయుధాల వ్యాపార లైసెన్సు రద్దు

ఆయుధాల వ్యాపారము చేయుచున్న మాస్టర్ తారాసింగ్ కుమారుడు సర్దార్ స్వర్ణసింగ్ పేరనున్న లైసెన్సును అమృత్సర్ డిప్యూటీకమిషనర్ కొంత కాలానికయి రద్దు పరచారు. ప్రస్తుతము దుకాణంలోనున్న ఆయుధ సామగ్రిని పోలీసు వశంలో నుంచాలని కూడ ఉత్తర్వు జారీచేయబడింది.

మెదక్ జిల్లా నుండి సిఫారసు చేయబడిన అభ్యర్థులు

డి. సి. సి. చే ముగ్గురు ప్రస్తుత ఎం. ఎల్. ఏ లు, 8 మంది క్రొత్తవారు ఎంపిక

(మా విలేఖరి)

హైద్రాబాద్, సెప్టెంబరు 6

మెదక్ జిల్లానుండి ప్రస్తుతం శాసన సభ్యులుగా ఉన్న శ్రీ పి. వి. రాజేశ్వరరావు (సిద్దిపేట), శ్రీ అంతయ్య (సదాశివపేట-రి), శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు (మెదక్ పార్లమెంటు స్థానం) లు యీసారి ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులుగా సిఫారసు చేయబడ్డారు.

నేటి సాయంత్రం గాంధీభవన్‌లో డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన మెదక్ డి.సి.సి కార్యవర్గ సమావేశంలో యీ దిగువవారు కూడా ఆయా స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులుగా సిఫారసు చేయబడ్డారు:

శ్రీయుతులు సి. జగన్నాథరావు (నర్సాపూర్), ఆర్. సత్యనారాయణ (రామాయంపేట), రాంచందర్ (గజ్వేలు-రి), కె. రాంరెడ్డి (సంగారెడ్డి), కె. నరసింగరావు మెదక్). ప్రాధాన్యక్రమం ప్రకారము (1) వెంకటరెడ్డి (2) శ్రీమతి ఈశ్వరమ్మ (నారాయణఖేడు), ప్రాధాన్యక్రమం ప్రకారం (1) శ్రీమతి ఈశ్వరమ్మ (2) బాబూరావు దేశపాండే (జహీరాబాద్), బాబూరావు దేశపాండే (సికాబాద్ పార్లమెంటు స్థానం).

నేటి సమావేశానికి మొత్తం 20 మంది కార్యవర్గ సభ్యులూ హాజరయ్యారు. పైసిఫారసుల్ని యిరువురు మాత్రమే వ్యతిరేకించారు.

కాంగ్రెసు టికెట్లకై దరఖాస్తులు పెట్టుకున్న ప్రస్తుత శాసన సభ్యులు శ్రీ ఆర్. నరసింహారెడ్డి (జిల్లా పరిషత్తు అధ్యక్షులు), శ్రీ జాగారెడ్డి, శ్రీఅప్పారావు షెట్కార్‌ల దరఖాస్తులు 18 ఓట్లతో నిరాకరించబడ్డాయి. యూనస్‌సలీం, శ్రీకృష్ణమాచారి దరఖాస్తుల్ని డి సి సి. కార్యవరం ఏకగ్రీవంగా నిరాకరించింది.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఋణసేకరణ నిలుపుదల

హైద్రాబాద్, సెప్టెం 6

సెప్టెంబరు 4వ తేదీన ఆరంభమైన రూ. 10 కోట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణానికి నిర్ణీత మొత్తానికి మించినధనం వసూలు కావడంవల్ల ఋణసేకరణ నిలిపి వేయబడినది.

నగరంలో ఉర్దూ ఆర్ట్సు కాలేజి

నెలకొల్పుటకు కేంద్ర యువజన సంఘ నిర్ణయం

హైద్రాబాదు, సెప్టెంబరు 6

హైద్రాబాదుకేంద్రయువజనసంఘ సభ్యులు నగరంలో ఉర్దూ ఆర్ట్సు కాలేజీని, అబుల్ కలాం ఆజాద్ స్మారక వైద్యశాలను నెలకొల్ప నిశ్చయించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం చేగుర్తించబడ్డ హిందీ ఆర్ట్సుకళాశాల స్థాయిలో ఇది ప్రారంభించబడుతుంది.

ఈ కళాశాలకు ఆర్థిక సహాయము చేయుటకై ఒక సాంస్కృతిక సమితిని యువజన సంఘం యేర్పాటు చేసింది. ఈ సమితి ముషాయిరాలు, నాటకాలు నిర్వహించి వాటిద్వారా సమకూరిన మొత్తాన్ని కళాశాల నిధికి అందచేస్తుంది.

—...

కంట్రోల్ కమిషన్ విషయంలో రష్యా ప్రతిపాదన

పశ్చిమ దేశాల అసమ్మతి

జెనీవా, సెప్టెం 6

లావోస్‌లో అంతర్జాతీయకంట్రోల్ కమిషన్ పాత్ర విషయంలో "ట్రాయికా" సిద్ధాంతాన్ని అమలు జరుపాలని రష్యా చేసిన అభ్యర్థనలను పశ్చిమదేశాలు త్రోసివేశాయి.

కమిషన్ మెజార్టీ ఓట్లతో నిర్ణయం తీసుకొనుటను రష్యా సహించదని నిన్న 14 రాజ్యాల లావోస్ సమావేశంలో సోవియట్ ప్రతినిధి చెప్పారు. భారత, కెనడా, పోలండ్ దేశాలతో కూడిన కమిషన్ నిర్ణయాలు ఏకగ్రీవంగా యుండాలని ఆయన కోరాడు. రష్యాకోరిక నామోదించిన అనలు కమిషన్ పనిచేయలేదని కెనడా ప్రతినిధి అన్నారు. అనుభవరీత్యా మెజార్టీ నిర్ణయం ముఖ్యమని ఆయన తెలిపాడు. అమెరికా ప్రతినిధి కూడ యిదే అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. ప్రస్తుతానికి యీ సమస్యను పక్కకు నుంచుటకు ప్రతినిధులందరూ నిర్ణయించారు. గత మే 16న ప్రారంభమైన లావోస్ సమావేశము చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించుటలేదని బ్రిటన్ ప్రతినిధి అన్నారు.

కార్పొరేషన్ సమావేశం:

ఆస్తిపన్ను హెచ్చింపు తీర్మానం ఓటమి

హైదరాబాదు, సెప్టెం 6

మేయరు, డిప్యూటీ మేయరూ లేనప్పుడు శాశ్వతికంగా ఎన్నుకోబడిన వ్యక్తి కాక మేయర్ ప్రతిపాదించిన వ్యక్తి కార్పొరేషన్ సమావేశానికి అధ్యక్షత వహించిన సంఘటన నేడు జరిగింది.

మేయర్ శ్రీ రామ్మూర్తి నాయుడు నేటి కార్పొరేషన్ సమావేశంనుండి కొద్దిసేపు ఇతర కార్యక్రమంపై వెళ్ళిపోతూ స్థాయీసంఘాధ్యక్షుడు శ్రీ వీరేశంగుప్తను మేయర్ స్థానం ఆక్రమించాల్సిందిగా కోరి వెళ్ళారు. డిప్యూటీ మేయరు కూడా అప్పుడులేరు. (కార్పొరేషన్ చట్టం ప్రకారం ఇటువంటి సమయములో శాశ్వతికాధ్యక్షుడు ఎన్నుకోబడవలసి ఉంటుంది.) మేయర్ తిరిగివచ్చిన తరువాత నేడవలంబించబడిన కొత్త పద్ధతికి శ్రీ జగజీవన్ ప్రసాద్ కార్పొరేషన్ చట్టం సెక్షన్ 83 సబ్ సెక్షన్ జి ప్రకారం ఆక్షేపణ తెలిపారు.

వాయిదాపడి నేడు జరిగిన కార్పొరేషన్ సమావేశంలో అగాపురాలో రోడ్డుకు ఉర్దూ కవి అంజద్ పేరుంచాలన్న ప్రతిపక్ష సభ్యుడు సయ్యదు సిరాజుద్దీన్ తీర్మానం వీగిపోయింది. ఆగాపురాలో అంజదు స్మారకమందిరం నిర్మించాలని జమీర్ అహ్మద్ లేగులు తెచ్చిన తీర్మానానికొంత చర్చ తరువాత వదిలి వేయబడింది

క్లబ్ పద్ధతిపై ఆస్తిపన్నుల హెచ్చింపును గురించిన స్థాయీసంఘ తీర్మానం వీగిపోయింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్యాంరావు, శ్రీఎం. జిలానీలు పన్ను హెచ్చింపును వ్యతిరేకించారు. గృహనిర్మాణాలనిమిత్తం ప్రభుత్వ గ్రాంటు 50 శాతం నుండి 62 న్నర శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని కమిషనర్ అభ్యర్థించాలన్న తీర్మానం అమోదించబడింది. హిందీ కవి శ్రీనాగేశ్ మృతికి సంతాప తీర్మానం చేయబడింది.

—

ముఖ్యమంత్రి ఆక్షేపణకు మంత్రి శ్రీ పి. వి. జి. రాజు వివరణ

ఆర్థిక ప్రాతిపదికపై రిజర్వేషన్లు ఉండాలని అభిప్రాయం

హైదరాబాదు, సెప్టెం 6

వైద్య కళాశాలలలో విద్యార్థుల ప్రవేశానికి రిజర్వేషన్లు వర్తింపజేయడానికి తాను వ్యతిరేకిని కానని ఐతే క్రమేపీ కులరిత్యా కాక ఆర్థికరీత్యా

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, సెప్టెం 6

ప్రారంభము	34. 49
ముగింపు	34-47

స్వాతంత్ర్యోద్యమకారుల పరిచయ గ్రంథం

వివరాల సేకరణాధికారివిజ్ఞప్తి

హైద్రాబాద్, సెప్టెంబర్ 6

దేశ స్వాతంత్ర్యోద్యమకారుల పరిచయ గ్రంథ పరిశోధనాధికారి ఇలా ప్రకటిస్తున్నారు.

దేశ స్వాతంత్ర్యమునకై ఆంధ్ర ప్రదేశ్ సాగిన వివిధప్రజోద్యమాలలో పాల్గొనిన వ్యక్తులపరిచయ గ్రంథాన్ని ప్రచురించుటకు రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది.

ఈసందర్భంలో జాతీయ ఉద్యమాలలో పనిచేసిన వ్యక్తులు తమ జీవిత విశేషాలు, (పూర్తి పేరు, జన్మస్థలం, పుట్టిన తేదీ. దేశానికి చేసినకృషి ముఖ్యంగా యేయే రాజకీయ ఉద్యమంలో పాల్గొన్నది యెన్ని పర్యాయములు యెంతకాలం జైలుశిక్షలకు గురిఅయినది) సవివరంగా తెలుపుతూ సాంఘిక విద్యారంగాలలో చేసిన సేవను గురించిన సమాచారమును నవంబర్ 15వ తేదీలోగా యీ కింది చిరునామాకు పంపి యీ గ్రంథప్రచురణకు తమతో సహకరించవలసిందని వివరాల సేకరణాధికారి విజ్ఞప్తి చేశారు. ఫ్రీడం మూవ్‌మెంట్, రిసెర్చ్ ఆఫీసర్, 3-4-260 కాచీగూడా రైల్వే స్టేషన్ రోడ్డు హైద్రాబాద్.

19 గంటల్లో ఇంగ్లీషుచానల్ ఈత

కలకత్తావాసి నితేంద్రరాయ్ ప్రతిభ

డోవర్, సెప్టెంబర్ 6

కలకత్తావాసి నితేంద్ర రాయ్ వయస్సు 21 సంవత్సరాలు నిన్న ఇంగ్లీషుచానల్‌ను ఈదిన మొదటి వ్యక్తి ఈతనే. ఇంగ్లీషు చానల్‌నుఈదటానికిఈతనికి19గంటలుపట్టింది.ఈ సంవత్సరములో తొలుత ఈతను ఇంగ్లీషుచానల్‌లో పన్నెండు గంటల ఏడు నిముషాలు ఈది ఈఒడ్డునుండి ఆ ఒడ్డుకు చేరలేక పోయినాడు.

తులువ వెల్లాల సంఘం

వెనుకబడ్డ తరగతుల సంస్థలో లీనీకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 6

నికింద్రాబాదు మాజీమేయర్ శ్రీ ఆర్. కె. వాసుదేవ మొదలియార్ అధ్యక్షతన జరిగిన తులువ వెల్లాల సంఘ సమావేశంలో సంస్థను రాష్ట్ర వెనుకబడ్డ తరగతుల సంఘములో లీనం చేయుటకు సభ్యులు నిర్ణయము తీసుకొన్నారు. సమావేశములో సంఘ కార్యదర్శి శ్రీ ఆనందరావు చేసిన ప్రసంగములో తులువ వెల్లాలు వ్యవసాయమే వృత్తిగా పెట్టుకొన్న తరగతులకు చెందినవారని వారు "ఆగముడియన్లు"అందరికీ సుపరిచితులని పేర్కొన్నారు. ఈ కులాల వారిని వెనుకబడ్డ తరగతులకు చెందినవారుగా గుర్తించి సహాయపడుతున్నందుకు రాష్ట్రప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియ చేశారు. రాష్ట్ర వెనుకబడ్డ తరగతుల సంఘ అధ్యక్షులు శ్రీ గౌతులచ్చన్న సమావేశానికి హాజరైనేసిన ఉపన్యాసంలో వెనుకబడ్డ తరగతులకు చెందినకులాలవారు స్వీయ అభివృద్ధిని సాధించడానికై సమైక్యముగా కృషి చేయాలని సలహా ఇచ్చారు.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రవాణా విమానానికి స్వల్ప ప్రమాదం

చండీఘర్, సెప్టెంబరు 6

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రవాణా విమాన మొకటి చండీఘర్ విమానాశ్రయములో దిగబోతూ క్రిందికి గ్రుద్దుకున్నది. ఈవిమానము దిగుతూ ఉండగా దానిలో నిప్పు రగుల్కొన్నదని ఐతే ఇందువల్ల కలిగిన ఆస్తిప్రాణ నష్టము ఏమీలేదని చెప్పబడుతున్నది.

ఈస్థిరమైన తలనొప్పి

తాత్కాలికోప శమనమునకై వాడు మాత్రలవల్ల నిర్మూలనము కాదు.

కావున మీరు

ఏ నేత్రపరీక్షకుని సలహా నైన పొందుట అవసరము. నేత్రపరీక్షకు కంటి అద్దముల ఎన్నికకు డాక్టర్ లుఖ్మాన్ (నేత్రపరీక్షా కుశలురు) గారితో నగలు 8 గంటల నుండి రాత్రి 9 గం॥ వరకు సలహా పొందుడు.

జనతా ఆప్టీషియన్

నిజాంపాహిరోడ్, హైద్రాబాద్

ఫోన్ నెం: 5141.

స్త్రీలకై పర్దా యేర్పాటు కలదు. కండ్లజోడు కొనువారినుంచి ఫీజు తీసుకొనబడదు.

ప్లవ సం॥ శ్రావణ బ॥ త్రయోదశి
రా. 3-17 ఆశ్లేష పూర్తి
రా. వ 7-18 మొ: 9-7 వరకు
(శాలివాహన శకము: 16-9-1883)
7-9-1961 గురువారము

"వినుము దేహాభిమానికి వీని నెల్లఁ
దొఱఁగ దొరకొన దెంత శాంతునకు
నైనఁ గాన యేమిట దేహాభిమాన మెడలు
నట్టి చూపభ్యసించు వేదాంతవిదుఁడు."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

7 సెప్టెంబర్ 1961
గురువారము

వేతనాలు-ధరలు

జీవితావసర వస్తువుల ధరలకు వేతనాలకు అవినాభావ సంబంధం ఉన్నది. ఇవి రెండూపరస్పరాధారితాలు. ఒకదాన్నిమించి ఒకటి పందెం వేసుకొని పరుగు తీస్తున్నట్లు ఇవి పైపైకి ఎగబాకి సామాన్య ప్రజల జీవనస్థితిగతులను మరింత బాధాకరంగా బ్రతుకే భారంగా చేసివేస్తున్నాయి. రోజురోజుకూ ధరలు పెరుగుతూ ఉండడంవల్ల ప్రభుత్వ ప్రభుత్వేతర ఉద్యోగులు వేతనాల హెచ్చింపుచాలని ఆందోళన చేయడం వారి వేతనాలు పెరక్కముందే అంతకన్నా నాలుగురెట్లు ధరలు పెరిగి కూర్చోవడం జరుగుతున్నది.

మార్కెట్‌లో కాస్పించే సరుకులకన్నా ప్రభుత్వం అచ్చు గ్రుద్ది వదలే నోట్లసంఖ్య పెరుగుతుండటంవల్ల రూపాయి విలువ క్షణక్షణం దిగజారి నెలసాంతం కష్టించి తెచ్చుకునే వేతనం సామాన్యుని ప్రాథమిక అవసరాలను సహితం తీర్చగలిగేలా లేదు. ప్రభుత్వం ధరల అదుపులో పెట్టజాలకపోవడంవల్ల పంచవర్ష ప్రణాళికల ద్వారాను వివిధ స్కీములద్వారాను సాధించే అభివృద్ధిసామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేకుండా పోతున్నది. ఈప్రణాళికలవల్ల పెరిగిన జాతీయ ఆదాయం ఏకొద్దిమంది అదృష్టవంతుల చేతుల్లో కోపోతున్నది.

ధరల పెరుగుదల నిరోధానికి ఇంతవరకు విరుగుడుగా ఉత్పత్తి హెచ్చింపు నినాదం వాడబడుతూ ఉండేది. వివిధ వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులు పెరిగినా ధరల తగ్గుదల కాన్పించక పోవడంవల్ల ఈ నినాదానికి కాలదోషం పట్టిందని భావించవలసి వస్తున్నది. ఉదాహరణకు మన దేశంలో చెరుకు పంట, పంచదార ఉత్పత్తి పెరిగినా చక్కెరధర తగ్గలేదు. విదేశాలకు అతి చౌకగా సరఫరా చేయడం స్వదేశంలో ప్రజలచేత ఎక్కువ ధరకు కొనిపింపచేయడం జరుగుతున్నది.

ప్రభుత్వం ఈ పరిస్థితికి విరుగుడు కనిపెట్టక పోవడంవల్ల ప్రజలలో అసంతృప్తి పెరుగడం సహజం. కొన్ని పార్టీలు ఈ సమస్యను ఊతగా తీసుకొని వ్యతిరేక ప్రచారాన్ని, నిరసన ప్రదర్శనలను చేయిస్తున్నాయి. ధరల పెరుగుదల నిరోధానికి నిర్మాణాత్మకమైన చర్యల తీసుకోవడం అవసరంకాని కేవలం ప్రదర్శనలు ప్రసంగాలవల్ల కలిగే ప్రయోజనంగూడా శూన్యమే

ఈ మధ్య రాష్ట్ర శాసన మండలి సభ్యులు ముగ్గురు ముఖ్య మంత్రిని కలుసుకొని ప్రభుత్వోద్యోగులకు ఇచ్చే కరువు భత్యాన్ని ప్రాతిపదిక వేతనంలో కలపాలని, పేకమిటీ సిఫారసులవల్ల ఉత్పన్నమైన తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని కోరడం జరిగింది. వీరు అందజేసిన మెమోరాండంలో ఈ రాష్ట్రోద్యోగుల వేతనాలు పొరుగు రాష్ట్రాల ప్రభుత్వోద్యోగుల వేతనాలకన్నా ఎంత తక్కువ ఉన్నవో సోదాహరణముగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు మరియు ఎన్. జి. ఓ. ల సంఘాలుకూడా ఇంతకు క్రితం ఇట్టి కోర్కెలనే వెల్లడించి ఉన్నవి.

అవసర వస్తువులధరల పెరుగుదలను నిరోధించడమే ప్రస్తుత కాలంలో అసంభవంగా కాన్పిస్తుంటే ఉన్నధరల తగ్గించడం ఇంకా అసాధ్యమైన విషయమే. కావున ఉద్యోగులకు ఇవ్వబడే కరువుభత్యంలో కొంత భాగం కాని లేక పూర్తిగాకాని మూలవేతనంలో కలుపడంవల్ల కలుగబోయే నష్టమేమీలేదు. ఐతే ఈ విధంగా కరువుభత్యాన్ని మూలవేతనంలో కలిపినతర్వాత క్రొత్త స్కేళ్ళ రూపొందించడ మనేది అంత సులభమైన సమస్యకాదు. ఇప్పటి పేకమిటీ సిఫారసులననుసరించి ఉద్యోగులవేతనాలను క్రొత్త స్కేళ్ళలో ఇముడ్చడమే పూర్తికాలేదు. మళ్లీ వేతనాల సవరింపు అంత త్వరగా పూర్తి చేయగలిగే పనియా? యన్న సందేహం ఏర్పడగలదు.

ఏదేమైనప్పటికీ ఉద్యోగుల వేతనాలు వారి ప్రాథమిక అవసరాల తీర్చగలిగేలా గౌరవంగా జీవనం సాగించగలిగేలా ఉండాలి. ఈ విషయంలో ప్రయివేటు సంస్థలకన్నా ప్రభుత్వం అగ్రగామిగా ఉండాలని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. పొరుగు రాష్ట్రాలలోని ప్రభుత్వోద్యోగుల వేతనాలస్థాయికి ఇక్కడి ఉద్యోగుల వేతనాలను హెచ్చించడం దినదినం పెరిగి పోతున్న ధరలదృష్ట్యా అత్యవసరమే. ఇందుపై ప్రభుత్వం అదనముగా కొంత వ్యయాన్ని భరించవలసి వచ్చినా అది అనవసరమైన ఖర్చు అని భావించాల్సిన పనిలేదు.

.....

పి. అండ్ టి. సర్వీసు కమిషన్

ఏర్పాటుచేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

న్యూఢిల్లీ, సెప్టెం 6

అఖిలభారత పోస్టల్ టెలిగ్రాఫ్ సర్వీసునకై ప్రత్యేక సర్వీసుకమిషన్‌ను ఏర్పాటుచేసే విషయాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

నేడు లోకసభలో శ్రీమతి ఇలా పాల్ చౌధరి ప్రశ్నకు మంత్రి డా॥ పి. సుబ్బరాయన్ సమాధానమిస్తూ పి. అండ్ టి. సర్వీస్ కమిషన్ పోస్టు టెలిగ్రాఫ్ సర్వీసులలో కొన్ని నాన్ గెజిటెడ్ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని తెలియజేశారు. ఈ ప్రతిపాదనను ఒక ప్రత్యేకాధికారి పరిశీలించి చేసిన ప్రతిపాదనలను ప్రస్తుతము ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

గాంధీజీ విగ్రహ ప్రతిష్ఠ

ధరిపల్లి గ్రామములో

మెదక్, సెప్టెంబర్ 6

ధరిపల్లి గ్రామములో యీ నెల 4న పూజ్య బాపూజీ విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ టి. విఠల్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భములో జరిగిన సభకు షుమారు 5 వందల మంది ప్రజలు హాజరైనారు. విగ్రహ ప్రతిష్ఠ జరిగే సమయములో జాతీయ గీతాలాపన చేస్తుండగాత్రివర్ణ పతాక మెగుర వేయబడినది.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:

పళ్ళు, కూరగాయలనిలవ-ప్రాంతీయ పరిశోధనా కేంద్రాల స్థాపన

న్యూఢిల్లీ, సెప్టెం 6

పళ్ళు, కూరగాయల నిలవకు సంబంధించిన ఆరు ప్రాంతీయపరిశోధనా కేంద్రాలనూ, అయిదు ఉప కేంద్రాలనూ, నెలకొల్పే పథకాన్ని శాస్త్ర పారిశ్రామిక పరిశోధనాసమితి ఆమోదించింది. బొంబాయిలోని ప్రాంతీయ కేంద్రమూ, నాగపూర్, త్రిచూర్‌లలోని ఉపకేంద్రాలూఅప్పుడేపనిప్రారంభించాయి.

లోకసభలో శ్రీ ఝులన్ సిన్‌హా అడిగిన ప్రశ్నకు కేంద్ర శాస్త్ర పరిశోధనా,సాంస్కృతిక వ్యవహారాలశాఖ ఉపమంత్రి డాక్టర్ ఎమ్. ఎమ్ దాస్ సమాధానం చెబుతూ పై విషయము తెలియజేశారు.

భూకంప సూచి

భూకంప సూచి అనే కొత్త పరికరాన్ని రూర్కీ విశ్వవిద్యాలయము తయారు చేస్తోందని డాక్టర్ దాస్ లోకసభలో శ్రీ రఘునాథ్ సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రకటించారు.

పత్రికల సర్క్యులేషను వివరాలు

పత్రికల సర్క్యులేషను వున్నదానికంటె ఎక్కువ చెప్పి కేటాయించిన న్యూస్ ప్రింటును దుర్వినియోగము చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చిన 74 కేసులు పత్రికల రిజిస్ట్రారు దృష్టికి వచ్చాయి. ఆ పత్రికల పేర్లు తెలిపితే దర్యాప్తు విషయంలో యిబ్బందులు వస్తాయి కాబట్టి ప్రకటించడములేదు. ఆ కేసులు ఋజువయి చర్య తీసుకునే సందర్భములో ఆ పత్రికలపేర్లు వెల్లడి చేయవచ్చును. వాటిపై చర్య తీసుకునే ప్రాథమిక బాధ్యత కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖది. ఋజువయిన సర్క్యులేషను మొత్తము మేరకు న్యూస్ ప్రింటు కేటాయింపులో తగ్గింపుమాత్రమే పత్రికల రిజిస్ట్రారు నిఫార్సు చేస్తారు. అందులో 89 పత్రికల విషయములో పెద్దనేరాలు జరిగినట్లు తెలిసింది. న్యూస్ ప్రింటుదుర్వినియోగం చేసినట్లు సాక్ష్యమున్న సందర్భాలలో దిగుమతి నిబంధనల మేరకు సముచిత చర్యలు తీసుకోవలసినదిగా కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖను కోరడమయింది. కేంద్రసమాచార రేడియో మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ రాజ్యసభలో శ్రీ ఎం. పి. భార్గవ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో పై సమాచారాన్ని తెలియజేశారు.

ప్రణాళికా ప్రచారం పట్ల ప్రజాభిప్రాయం

ప్రణాళికాప్రచార కార్యక్రమాల పట్ల ప్రజాభిప్రాయం ఏమిటో తెలుసుకునేందుకై తన మంత్రిత్వ శాఖకుచెందిన పరిశోధన, రిఫరెన్సు విభాగం లోగడ నిర్వహించింది కాక తదుపరి ఎట్టి సర్వేగాని జరపలేదని, అయితే మొదటి సర్వేను మిగిలిన 12 రాష్ట్రాలకు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలకు విస్తరించడం మాత్రం జరుగుతున్నదని ప్రశ్నావళులు త్వరలోనే జారీచేస్తారని రాజ్యసభలో రేడియో, సమాచార శాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ శ్రీ నిరంజన్ సింగ్ అడిగిన ఒకప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ తెలియజేశారు.

పంజాబీసూబా సమస్య

మాస్టర్ తారాసింగ్ ప్రతిపాదనలు జాతిగౌరవానికే

అమర్యాదాకరం

చండీఘర్, సెప్టెం 6

పంజాబీసూబా ప్రతిపాదనను ఐక్య రాజ్య సమితికోలేక కొందరు విదేశీ మధ్యవర్తులతో నివేదించాలన్న అకాలీ నాయకుడు తారాసింగ్ ప్రతిపాదన జాతీయ సంఘటితత్వం మరియు గౌరవానికే హానికరమని పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటి వర్ణించినది. ఈ ప్రతిపాదనల ఉపసంహరించుకోవాలని కోరింది. ఈ సమస్యపయి ప్రధాని నెహ్రూ అనుసరిస్తున్న విధానాన్ని సమర్థించింది.

...—

జంతువుల పట్ల క్రూరత్వ నిరోధం

హైద్రాబాదు, సెప్టెం 6

జంతువులపట్ల క్రూరత్వం చూపకుండా నిరోధించే సంస్థల ఆధ్వర్యాన నిర్వహించబడే పశు వైద్య శాలలో క్రిందటి నెలలో 1886 జంతువులకు వైద్యచికిత్సచేయబడినది.

జంతువులు గాయపడుటకు కారణభూతులయిన 8 మందిపై యీ సంఘం కేసులు పెట్టింది. వీరందరికి జరిమానాలు విధించ బడ్డాయి. వారు చెల్లించిన జరిమానాల మొత్తము రూ. 89లు.

జంతువుల నుపయోగించి లాగే బండ్లపై మోయజాలని బరువు వేసి బాధించిన 81 మందిని మేజస్ట్రేటు మందలించి హెచ్చరికతో వారినివదలివేశారు,

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు వివాదం

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖ సలహాసంఘ సమావేశంలో ప్రస్తావన

న్యూఢిల్లీ, సెప్టెం 6

మహారాష్ట్ర-మైసూరు సరిహద్దు విషయంలో ఆ వివాదాన్ని పరిశీలించనున్న నలుగురు సభ్యుల సంఘంలో సభ్యుడయిన శ్రీ హెచ్. వి. పటాస్కర్‌తో శాము సంప్రదించనున్నట్లు కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తమమంత్రిత్వ శాఖ శాలూకు పార్లమెంటు సభ్యుల సలహా సంఘం సమావేశంలో వెల్లడించారు.

ప్రభుత్వోద్యోగులలో అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వం అవేక చర్యలు తీసుకున్నా పద్ధతులు, నిబంధనలలోని లోట్లవల్ల జాప్యం జరుగుతున్నదని సలహా సంఘం సభ్యులు అనేకమంది అన్నారు. అవినీతి నిర్మూలనకు నిర్దుష్టమయిన చర్యలు, వాటి అమలు. ప్రస్తుత నిబంధనలు సులభతరం చేయడం ముఖ్యమని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు. చర్యలను కట్టుదిట్టం చేసే విషయములో సలహా సంఘం సభ్యులను, మరికొంద రితర సభ్యులను సంప్రతిస్తామన్నారు. అవసరమయితే రాజ్యాంగాన్ని కూడా సవరించాలన్నారు.

హరిజన విద్యార్థులు

పెడ్యూల్డు తరగతులకు చెందిన విద్యార్థులకు స్కాలరుషిప్పులివ్వడానికి ఆర్థికస్తోమతను గురించి పరిశీలించే పద్ధతి అమలు జరుగుతుందనీ, నెలకు రు. 500లు సంపాదించే తల్లిదండ్రుల వల్ల పిల్లలకు పుండదనీ. పెడ్యూల్డు తరగతుల విద్యార్థులపై ఇట్టి ఆంక్ష విద్యార్థుల సంఖ్య విపరీతముగా పెరగడమే కారణమనీ అన్నారు.

ద్వితీయ ప్రణాళికా కాలములో వెనకబడ్డ తరగతుల ఆర్థిక సాంఘిక విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి సాహసోపేతమయిన చర్యలు తీసుకున్నారనీ, అదిమవాసులఅభ్యుదయానికి జాతీయవిస్తరణ బ్లాకులు 48 ప్రారంభించ బడినవనీకూడా ఆయన చెప్పారు.

హరిజనులు, వెనుకబడ్డ తరగతుల ఉద్ధరణతోపాటు ప్రజల ఆలోచనా పద్ధతిలో విప్లవం తీసుకు రావడానికి చర్యలు తీసుకుంటారనికూడా చెప్పారు.

మాధ్యమిక పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం

పెద్దమంగళవరములో

రాష్ట్ర ఉపముఖ్యమంత్రిచే

హైద్రాబాద్, సెప్టెంబరు 6

చేవెళ్ళ సమితికిచెందిన పెద్దమంగళవరములోని జిల్లాపరిషత్తు మాధ్యమిక పాఠశాల నూతనభవనానికి గత నెల 28న ఉపముఖ్యమంత్రి శ్రీ కొండావెంకట రంగారెడ్డి ప్రారంభోత్సవము చేశారు.

పాలు సేకరణ కేంద్రము ప్రథమ వార్షికోత్సవము గౌ. యం. నర్సింగరావు (పశుసంవర్ధక శాఖామాత్యులు) ఆధ్వర్యమున జరుపబడెను.

శ్రీ కొండ గోపాల్ రెడ్డి (చేవెళ్ళ పంచాయతీ సమితి అధ్యక్షులు)కి పాఠశాల వైపునుండి సన్మానపత్రము సమర్పింపబడెను.

జిల్లాపరిషత్ అధ్యక్షులగు శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనర్సయ్య అధ్యక్షతన కార్యక్రమములు జరిగెను

పాలు సహకార సంఘ అధ్యక్షులు శ్రీ కె. చెన్నారెడ్డి స్వాగతోపన్యాసమిచ్చిరి.

కార్యదర్శి శ్రీ కె. గణేశ్ రెడ్డి సంఘ వార్షిక నివేదికను చదివిరి

ప్రధానోపాధ్యాయులగు శ్రీ కె. రామమోహన్ సన్మాన పత్రమును చదివిరి.

గౌరవనీయులైనమంత్రులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, సమితిఅధ్యక్షులు, జిల్లాకలెక్టరు, పాలపథకముయొక్క ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరగు శ్రీ ప్రభాకరరావు, శ్రీరామారావు, (యం. యల్. ఏ.) గార్లు ఉపన్యసించిరి.

విద్యార్థులకు పాలు పంచబడెను. విద్యార్థులనాటకప్రదర్శనానంతరము ఉదయపు కార్యక్రమములు ముగింపబడెను.

సాయంత్రము "శ్రీరామాంజనేయ యుద్ధము" అను నాటకము ప్రదర్శించబడెను.

ఆంధ్ర కేసరి సమగ్ర జీవిత చరిత్ర

ప్రచురణకు విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 6

డా॥ గోనెళ్ళ వెంకటేశ్వర్లు విజయవాడ నుంచి ఇలా వ్రాస్తున్నారు.

ఆంధ్రుల ఏకైక నాయకులును, స్థిత ప్రజ్ఞులును; నిష్కళంక దేశభక్తులును, అపారత్యాగధనులును, అగు కీ॥శే॥ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశముపంతులుగారి సమగ్ర జీవిత చరిత్ర ఆంధ్ర యువతీ, యువకులకును భావితరములవారికిని ఆదర్శప్రాయమును, గర్వకారణమును, పవిత్ర గ్రంథమును కాగలదు.

శ్రీ పంతులుగారు గడిపిన సుదీర్ఘ జీవితంలో సుమారు 50 సం॥రములు ఆంధ్రజాతికి మకుటములేని చక్రవర్తిగా గడిపినారు. అట్టి శ్రీ పంతులుగారి జీవితచరిత్రయే ఆంధ్రజాతికి దర్పణము వంటిది కాగలదు.

శ్రీ ప్రకాశంగారు సుదీర్ఘకాలం అనేకరంగములలో ప్రజాసేవచేసి యుండుటచేత యీ కార్యక్రమములలో పెక్కు మంది మహనీయులు వారితోకలిసి కృషి సల్పినవారుగలరు. గాన అట్టివారు శ్రీ ప్రకాశంపంతులుగారితో తమకుగల వ్యక్తిగతానుభవములు వారి జీవితవిశేషములు మొదలగు విశేషములను గూర్చియు వారి వారి అనుభవములనుగూర్చియువ్రాసి యీ దిగువ చిరునామాకు పంపినచో అట్టి వాటినన్నింటిని సమీకరించి, సమగ్రచరిత్రను తయారుచేసి, పుస్తకరూపములో ఆంధ్రజాతికందజేయ కుతూహల పడుచున్నాను.

—...

నిమ్నజాతుల వారికి భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పులు

హైద్రాబాద్, సెప్టెంబర్ 6

భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పుల కొరకు కొత్తగా దరఖాస్తులుచేసే నిమ్నజాతుల అభ్యర్థులకు మాత్రమే "మీన్సుటెస్టు" వర్తిస్తుందనీ, అంటే ఒక స్థాయి విద్య ముగించి అంతకుపైస్థాయి విద్యను కొనసాగించగోరే వారు మాత్రమే కొత్తగా స్కాలర్ షిప్పులు పొందే అభ్యర్థులుగా పరిగణింప బడ్తారని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు ప్రకటిస్తున్నారు. ఉదాహరణకు ఐ.ఎ., ఐ.సి., లేక బి.ఏ. లియస్సీ మొదటి సంవత్సరంలో స్కాలర్ షిప్పులు పొందిన నిమ్నజాతుల అభ్యర్థులకు మరునటి సంవత్సరానికై దరఖాస్తులు లేకుండానే స్కాలర్ షిప్పులు పునరుద్ధరించ బడతాయి. క్రొత్తగా స్కాలర్ షిప్పులు పొందే అభ్యర్థులకుమాత్రమే మీన్సుటెస్టు వర్తిస్తుంది. అందువల్ల క్రొత్తగా భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పులు పొందగోరే నిమ్నజాతుల అభ్యర్థులు, తమ తల్లిదండ్రులు లేక సంరక్షకుల ఆదాయం తెల్పే సర్టిఫికెటును తహసిల్దారు లేక డిప్యూటీ తహసిల్దారు హోదాకు తక్కువగాని రెవెన్యూ అధికారి నుండి పొంది దరఖాస్తుతో జత చేయవలెను. ఆదాయ వివరాల సర్టిఫికెటునుజతపరచకుండా పంపే దరఖాస్తులు స్వీకరించబడవు.

తారాసింగ్ ప్రకటన

అమృత్‌సర్, సెప్టెంబరు 6

నిరశన దీక్షలోఉన్న మాస్టర్ తారాసింగ్ ఒక ప్రకటనచేస్తూ తమ ముందుఉన్న లక్ష్యం ఒకటేనని అది పంజాబీసూబా సాధనో లేక మరణమోనని ఇంతకన్న వేరే మార్గం ఏదీ లేదన్నారు.

...—

బిహార్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

ప్రతిపాదనకు బిహార్ పి.ఎస్.పి. లెజిస్లేచర్ పార్టీ నిర్ణయం

పాట్నా, సెప్టెంబర్ 6

బిహార్‌లోని కాంగ్రెసు మంత్రివర్గంపై రాష్ట్ర శాసనసభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి బిహార్ పి.ఎస్.పి. లెజిస్లేచర్ పార్టీ ఏకగ్రీవంగా నిర్ణయించింది. పార్టీ రెండుగంటలసేపు సమావేశమై మంత్రిమండలిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించే విషయమై చర్చించినది. ఈ సమావేశానికి బిహార్ శాసన సభలోని పి ఎస్ పి. గ్రూపు నాయకుడు రామానంద్ తివారీ అధ్యక్షత వహించాడు. ఈ అవిశ్వాస తీర్మానం ఈ వారంలోనే ప్రతిపాదించబడగలదు.

ధరల పెరుగుదలకు నిరసన ప్రదర్శనలు

కలకత్తా, సెప్టెంబర్ 6

పశ్చిమ బెంగాల్ శాసనసభా భవనానికి సమీపంలోగల రాజభవన్ దక్షిణపు గేటువద్ద ప్రజాసోషలిస్టు పార్టీ అవసరవస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా మూక ఉమ్మడి ప్రదర్శనల ఏర్పాటు చేసింది. ప్రభుత్వము ధరల అదుపులో పెట్టలేక పోతున్నందుకు ఆక్షేపణ తెలిపింది.

అణ్వాస్త్ర పరీక్షలకు యు.ఎస్. నిర్ణయం

ప్రయోగశాలల్లోను, భూగర్భంలోను జరుపనున్నట్లు కెన్నడీ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెం 6

నిన్నరష్యా మూడవ అణ్వాస్త్రం ప్రయోగించింది. గత శుక్రవారం నాడు రష్యాఅణ్వస్త్రాల ప్రయోగాలను పునః ప్రారంభించినప్పటినుండి ఇది మూడవప్రయోగం. రష్యా,అమెరికా, బ్రిటన్‌లు మూడు సంవత్సరాలపాటు అణ్వాస్త్ర ప్రయోగాలు చేయగూడదని కుదుర్చుకున్న ఒడంబడికను రష్యా ఈవిధంగా భగ్నపరిచింది.

రష్యా మూడవ ప్రయోగముచేసిన వార్త చేరినవెంటనే అమెరికాకూడా అణ్వాస్త్ర ప్రయోగాలను ప్రారంభిస్తున్నట్లు ప్రెసిడెంట్ కెన్నడీ నిన్న ప్రకటించారు. అయితే అమెరికా ఈ ప్రయోగాలను మూడు సంవత్సరాల పాటు ప్రయోగశాలలలోను, భూగర్భంలోను చేస్తుందని ఆవిధంగా అణ్వాస్త్ర ప్రయోగాలు జరుపుటవల్ల అణుధూళి ప్రమాదము అంతగా యుండదని ఆయన తెలిపారు.

గత 5రోజుల్లో రష్యాచేసిన మూడు ప్రయోగాలను అణుశక్తి కమిషన్ వెల్లడి చేయుటతోనే కెన్నడీ యీ ప్రకటన చేశారని వైట్ హౌస్ ప్రతినిధి పియెరీ సాలింజర్ చెప్పారు. పరీక్షలు సెప్టెంబర్‌లో జరుగుతాయన్నారు. కాని యెప్పుడు, యెచ్చట జరిపేదీ వెల్లడించలేదు.

రష్యా అణ్వాస్త్ర ప్రయోగాలకు ఉద్యమించుటవల్ల మానవాళినది అణుధూళినుండి రక్షించు సంకల్పము కలిగియుండనట్లు ఋజువగుచున్నదని. రష్యా యీ ప్రవర్తనవల్ల అమెరికా కూడ అస్త్రపరీక్షలనుకనీసం ప్రయోగశాలలలోను, భూగర్భములోను జరుపుట తప్పనిసరి అయిందని. ఈప్రయోగాలవల్ల అమెరికా అణ్వస్త్రాల నింకా అభివృద్ధి చేయగలదని సాలింజర్ అన్నారు.

అంగ్లో - అమెరికా ప్రతిపాదనను శనివారములోగా రష్యా అంగీకరించకున్న అణ్వాస్త్ర పరీక్షలను భూమ్యుపరిభాగముపైకూడా జరుపుటకు కెన్నడీ ప్రకటన చేయగలరా? అని ప్రశ్నించగా భవిష్యత్తు చర్యను చెప్పలేనని సాలింజర్ జవాబిచ్చారు.

కెన్నడీ ప్రకటన వెలువడుటకు పూర్వమే ప్రతిపాదన ఫ్రాన్స్ కు తెలియజేయబడింది. ఫ్రాన్స్ ప్రభుత్వవర్గాలు కెన్నడీ ప్రకటనపట్ల పూర్తి సహకారాన్ని వ్యక్తపరచాయి.

అమెరికా నిర్ణయము బ్రిటన్ కు కూడ తెలియజేయుటజరిగింది. బ్రిటన్ ఇంతలో అణ్వాస్త్ర ప్రయోగాలను పునః ప్రారంభించు సూచనలులేవు.

కెన్నడీ ప్రకటనపట్ల కాంగ్రెసు లాబీవర్గాలు హర్షము వెలిబుచ్చాయి. డెమోక్రాట్లు, రిపబ్లికనులు రష్యాయే కెన్నడీ యీ ప్రకటన చేయుటకు కారణమని అభిప్రాయపడ్డారు. రష్యా ప్రయోగాలవల్ల తప్పనిసరిగా అమెరికాకూడ ప్రయోగాలు జరుపాల్సిన అవసర మేర్పడిందని, అయితే యీ ప్రయోగాలు భూగర్భములోను, ప్రయోగశాలల్లోనుజరుపుటకుకెన్నడీ తీసుకున్న నిర్ణయము కొనియాడదగియున్నదని డెమోక్రాటిక్ సెనేటర్ అన్నారు. సెనేటర్ ఎవరెస్టు డర్క్సేన్ (రిపబ్లికన్), స్టార్టు సిమింగ్టన్ (డెమోక్రాట్), జాన్ షర్మన్ కూపర్ (రిపబ్లికన్), హ్యూబర్ట్ హంఫ్రీ (డెమోక్రాట్) ప్రెసిడెంటు నిర్ణయాన్ని మిక్కిలి ప్రశంసించారు.

...—

విశాఖ రచయితల మహాసభలు

విశాఖపట్నం, సెప్టెం 6

1961 సెప్టెంబరు 30, అక్టోబర్ 1, 2 తేదీలలో విశాఖపట్నం టౌన్ హాల్లో

★ ఆకాశవాణి ★

హైదరాబాదు-ఎ

శుక్రవారం సెప్టెంబరు 8

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని:రవీంద్రసంగీత్, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 ఐ. శెల్లాయి: వీణ, 7-40 గాంధీకథ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు, (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 స్త్రీ సంసార్ (హిందీ), 1-30 శాస్త్రీయ సంగీత్, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 గాంధీకథ, 7-30 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 6-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 కర్ణకం రంగాచారి, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 కర్ణకం రంగాచారి, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఐ. శెల్లాయి: వీణ, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 భక్తి మకరంద్ త్యాగరాజ దివ్యనామ సంకీర్తనలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని (హైదరాబాదునుండి రిలే), 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు వలె, 7-40 గాంధీకథ, 8-00 ఆం-వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 క్లారినెట్ నిలయవిద్వాంసుడు, 12-10 కార్మికుల కార్యక్రమము, 1-00 రాజా జగన్నాథదేవ్ వర్మ: వయొలిన్, 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీతకచేరి (మద్రాస్ నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 త్యాగరాజ కృతి సమామ్నాయము: నేదునూరి కృష్ణమూర్తి, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. ...—

బ్రిటిష్ గయానా మంత్రి మండలి

డా॥ చడ్డీజగన్ ప్రథమప్రధానిగా

జార్జిటౌన్, సెప్టెం 6

పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు డా॥ ఛడ్డీజగన్ నాయకత్వాన 10 గురు సభ్యులతో కూడిన మంత్రి మండలి బ్రిటిష్ గయానా కొరకు యేర్పాటు చేయబడింది. డా॥ ఛడ్డీ జగన్ ప్రజాళిక, అభివృద్ధి మంత్రి కూడ. బ్రిండ్లిటెన్, రామ్‌కరన్, బలరామసింగ్ రాయ్, రాంజీచాందీసింగ్, జాన్లిన్ హాబ్బార్డు, డా॥ ఛార్లెస్ జాకబ్, సెడరిక్ న్యూన్స్, డా॥ ఫెంటన్ రామ్‌సహాయ్, గ్లాడ్‌స్టన్ విల్సన్ అను తొమ్మిదుగురు యీ మంత్రి మండలిలోనున్నారు.

డా॥ జగన్, గవర్నర్ సమక్షాన ప్రమాణ స్వీకారము చేశాడు.

చల్లవాగునీరు పెద్దచెర్వుకు మళ్ళింపు

సుదిమళ్ళ గ్రామ సర్‌పంచ్ ప్రకటన

ఇల్లెందు, సెప్టెంబర్ 6

ఇల్లెందు తాలూకా సుదిమళ్ళ గ్రామ పంచాయతీ సర్‌పంచ్ శ్రీ గొగ్గల బుచ్చయ్యగారు చల్లవాగునీరు సుదిమల్ల పెద్దచెర్వుకు మరలించుటను గూర్చి యీ క్రింది విధముగా తెలియజేస్తున్నారు:

సుదిమల్ల తాలూకా కేంద్రమునకు మూడు మైళ్ళ సమీపమున గలదు. ఇచ్చట పెద్దచెర్వు ఒకటి వుంది. యీ చెర్వుకు బుగ్గనీరు వస్త్రీప్రాంతము నుండి వచ్చు అవకాశములు లేనందున ఏ సంవత్సరముకూడా పూర్తిగానిండదు. చెర్వుక్రింద ప్రతి సంవత్సరము కాస్తు అయ్యే వరిపైర్లకైనా నీరు సరిపడకుండా వుంది. వర్షంవల్ల వచ్చు నీరు మాత్రమే చెరువులో నిలిచి వుంటుంది. రైతుప్రజానీకం చెర్వుకునీరు సరిగా రాని కారణాన అనేక విధాలనష్టములకు గురౌచున్నారు. ఒక్కొక్కసారి చెర్వు ఎండిపోవును. యీచెర్వుకు చల్లవాగుమండి నీరు మరలించు అవకాశములు కలవు. దీనినిగూర్చి డిపార్టుమెంటు కార్యాలయములకు వ్రాయగా అధికారులు విచారణ జరుపుచున్నారు. ఒకసారి ఇంజనీరుగారు వచ్చి పరిస్థితులను స్వయముగా చూచివెళ్ళినారు. ఎగ్జిక్యూటివుయింజనీరుగారు 10 సంవత్సరములలె వెన్యూ రిపోర్టుకొరకు తహసిల్ కార్యాలయమునకు వ్రాయగా ఎన్నో నెలలు గడిచినప్పటికీ, యింతవరకూ తహసిల్ కార్యాలయం నుండి రిపోర్టు పంపుట్ జరుగలేదు. తహసిల్ రిపోర్టు చేరిన అనంతరమే చల్లవాగునీరు మరలించుటను గూర్చి చర్చలు జరుపుటకు అధికారులు నిర్ణయించుకొన్నారు. ఈ సంవత్సరం విపరీతంగా వర్షములు కురిసినా పెద్దచెర్వు యింతవరకూ నిండలేదు. చల్లవాగుచెర్వులోనికి మరలించినఎడల దాదాపు యింకా 300 యెకరాల తరిభూమి కాస్తుకాగలదు.

ఈ ప్రాంతం చాలా వెనుకబడినటువంటిది. యిచ్చట ఎక్కువగా కోయవేదలు నివసిస్తుంటారు. వ్యవసాయ సౌకర్యములు అసంతృప్తిగా వుండుటచేత ప్రజలు కూలివసులు చేసుకొంటూ కొందరు గడుపుచున్నారు. చల్లవాగు పెద్దచెర్వుకు మరలించిన రైతు ప్రజానీకం చాలా తృప్తి పొందుదురు. తద్వారావ్యవసాయాభివృద్ధికి అవకాశములు కల్పించినట్లుంటుంది. ఆయా శాఖాధికారులు వెంటనే తగిన చర్యలు జరిపించి పెద్దచెర్వుకు చల్లవాగు నీరు మరలించుటకు పూనుకొనవలయునని కోరుచున్నాను. ముఖ్యముగా జిల్లా పరిషత్తు వారు తగిన కృషి జరిపించిన అతిత్వరలో మాకోరిక పూర్తికాగలదని విశ్వసిస్తున్నాము. —...

అధికధర పెట్టి బంగారం కొనుగోలు

ప్రభుత్వ అభిమతంకాదని

శ్రీ మురార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెం 6

ప్రభుత్వంగాని లేక రిజర్వుబ్యాంకు స్టేట్ బ్యాంకులుగాని మన దేశంలో దొంగచాటుగా బంగారాన్ని చేరవేయుటను నిరోధించడానికయి బంగారాన్ని కొనబోవని కేంద్ర ఆర్థిక మంత్రి మురార్జీదేశాయి అభిప్రాయపడినారు.

ఆర్థిక వ్యవహారాలపై పార్లమెంటు సభ్యుల సలహా సంఘంలో మాట్లాడుతూ అంతర్జాతీయ ద్రవ్యనిధి నిర్ణయించిన ధరకు బంగారాన్ని కొనడానికి ప్రభుత్వానికి అభ్యంతరముండబోదని ఐతే ఆ ధరకు అమ్మడానికి ఎవరూసిద్ధంగాలేరని శ్రీ దేశాయి అన్నారు. మన విదేశీద్రవ్య పరిస్థితి బరోషాఉమ్మడి మార్కెటులో బ్రిటన్ ప్రవేశం వల్ల భారతదేశ ఎగుమతులపయి కలిగే ప్రభావాన్ని గూర్చి ఈ సంఘం చర్చించింది.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, సెప్టెంబర్ 6

బంగారము	148-50
ఆర్నోక్ చీపులు	148-75
సవరన్	95-00
వెండి 100 తు.	286-50
చిల్లర	2-40

చిన్నతరహా పరిశ్రమల సమస్యలు

దక్షిణ మండలి ప్రాంతీయ కొనుగోలుసలహాసంఘంలో చర్చ

హైదరాబాదు, సెప్టెం 6

దక్షిణమండల ప్రాంతీయ కొనుగోలు సలహా సంఘం 7వ సమావేశం ఇక్కడ సెక్రటేరియట్ భవనం కమిటీ హాలులో ఈమధ్య జరిగింది. సప్లయిలు డిస్పోజల్సు డైరెక్టర్ జనరల్ కార్యాలయంవారు కొనేసరుకు సామగ్రిలలో యింకా యెక్కువ భాగం చిన్నతరహా పరిశ్రమల ద్వారా సరఫరా అయ్యేట్టు చూడడం ఏలాగు? అనే విషయమూ, చిన్నతరహా పరిశ్రమలకు సంబంధించిన ఇతర సమస్యలూ యీ సమావేశములో ముఖ్యముగా చర్చకు వచ్చాయి. సప్లయిలు, డిస్పోజల్సు డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఇ. రాఘవాచారి, ఐ. సి ఎస్. సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీరాఘవాచారిప్రసంగిస్తూ, ప్రాంతీయ కొనుగోలు సలహాసంఘం హైదరాబాదులో సమావేశం అవడము ఇది రెండవపర్యాయం అనీ, ఇక్కడ మొట్టమొదటిసారి యీ సంఘం 1959లో సమావేశం అయిందనీ అన్నారు. మొదటి ప్రణాళిక తుది నంవత్సరం అంటే 1955-56, లో సప్లయిలు డిస్పోజల్సు డైరెక్టరేటు జనరల్ రు.120కోట్ల విలువగల సరుకు సామగ్రిలు ఖరీదుచేసిందనీ అలాంటిది యీ కొనుగోళ్ల విలువ 1960-61లో రు. 222 కోట్లకు పెరిగిందనీ, ఇంతగా కొనుగోళ్ళు ఇదివరకెప్పుడూ జరగలేదనీ, అన్నారు. 1960-61లో కొనుగోలుచేసిన సరుకులలో స్వదేశీ సరుకుల విలువ రు.180కోట్ల పైచిల్కు ఉంటుందనీ, 1960-61లో చిన్నతరహా పరిశ్రమలనుండి రు.6 కోట్ల పైచిల్కు విలువగల సామగ్రిని ఖరీదు చేయడం జరిగిందనీ, ఇది 3 ఏండ్లక్రితం చిన్నతరహా పరిశ్రమలనుంచి కొన్నదానికి రెండింతలు పైచిల్కుఅనీ చెప్పారు. దీన్ని బట్టి చిన్నతరహా పరిశ్రమల రంగం త్వరితముగా పురోగమిస్తోందని స్పష్టం అవుతున్నదనీ, చిన్నతరహా పరిశ్రమల రంగానికిఇదివరకే కేటాయించిన 27 సరుకుల జాబితాను ఇంకా పెంచడానికి అవకాశము ఉన్నదా అనే విషయాన్ని సప్లయిలు, డిస్పోజల్సు డైరెక్టరేటు జనరలువద్ద తమ పేర్లను నమోదు చేయించుకోవాలనీ కోరారు ఇందునిమిత్తం రాష్ట్రాల పరిశ్రమల డైరెక్టర్లకు రిజిస్ట్రేషను ఫారాలను సరఫరా చేయడం జరిగిందనీ, తమ ప్రాంతంలోని అర్హత గల ఆయా యూనిట్లచేత యీ ఫారాలను పూర్తిచేయించి, పరిశ్రమల డైరెక్టర్లు వాటిని తమ సిఫార్సులతో సప్లయిలు, డిస్పోజల్సు డైరెక్టరేటు జనరలుకు పంపవలసి ఉంటుందని తెలియచేశారు.

ఏ రాష్ట్రంలో నయినా తగినంత వ్యాపారం ఉండేట్లయితే ఆ రాష్ట్రంలో తణిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి డైరెక్టరేటు జనరలుకు అభ్యంతరం ఉండదని తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ కేంద్ర స్టోర్సు కొనుగోళ్ళ డిపార్టుమెంటు డైరెక్టరు శ్రీ టి. శేషాచారి, కేరళ పరిశ్రమల డైరెక్టరు శ్రీ కె. పి. విశ్వనాథన్ నాయర్, మద్రాసు పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బలరామన్ మయిసూరు స్టోర్సు కొనుగోళ్ళ సంఘం అధ్యక్షులు శ్రీ సి. నరసింహమూర్తి, అసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్సు ప్రతినిధి శ్రీ ఆర్. జి. ఐ. మైస్, భారతీయ వాణిజ్య పారిశ్రామిక మండలుల ఫెడరేషను ప్రతినిధి శ్రీ ఎస్. ఎమ్. పటేలు, మద్రాసు సప్లయిలు డిస్పోజల్సు డైరెక్టరు శ్రీ వి. వి. చంద్రశేఖరన్, మద్రాస్ తణిఖీ డైరెక్టర్ శ్రీ సయ్యద్ జాన్, న్యూఢిల్లీలోని సప్లయిలు డిస్పోజల్సు డైరెక్టరేటు జనరలు తాలూకు సప్లయిల సమన్వయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎ. ఆర్. అయ్యర్ యీ సమావేశానికి హాజరయినారు.

మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఛీఫ్ సెక్రెటరి శ్రీ ఎం. పి. పాయ్ ఐ. సి. యస్. అధ్యక్షతన ఆయా డిపార్టుమెంటుల స్వయంపాలిత సంస్థల అధిపతుల సమావేశం జరిగింది. సప్లయిలు డిస్పోజల్సు డైరెక్టరేటు జనరలుద్వారా జరిగే కొనుగోళ్ళ విషయంలో ఆయా డిపార్టుమెంటులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు ఈ సమావేశములో చర్చకు వచ్చాయి. సప్లయిలు, డిస్పోజల్సు డైరెక్టరేటు జనరలుద్వారా సకాలంలో సరఫరాలు అందడానికి అనుసరించదగు విధానాన్ని సప్లయిలు, డిస్పోజల్సు డైరెక్టరు జనరలు శ్రీ ఎన్. ఇ. యస్. రాఘవాచారి వివరించారు- అటు పిమ్మట ప్రాంతీయ కొనుగోలు సలహా సంఘం మండలి సభ్యులు సికింద్రాబాదులోని ప్రాగాటూల్సు కార్పొరేషన్‌ను ఇతర పరిశ్రమలను సందర్శించారు.

జంటనగరాలలో సమాచార వేదిక ఏర్పాటు

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబరు 6

జంట నగరాలలో పనిచేసే అనేక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమావేశమై ఇక్కడ భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార శాఖకు అనుబంధించి ఒక సమాచార వేదికను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశం మొన్న ఇక్కడ భారత ప్రభుత్వ పంచవర్ష ప్రణాళికా ప్రచారశాఖ ప్రాంతీయోద్యోగికార్యాలయంలో జరిగింది. ప్రణాళికా సందేశాన్ని ఇంకా ఎక్కువమంది ప్రజలకు అందజేయడంలోనూ, ముఖ్యంగా ప్రణాళికా లక్ష్యాల సిద్ధికి మేధావివర్గ క్రియాత్మక సహాయ, సహకారాలను సాధించడంలోనూ దోహదం చేయడమే యీ వేదికను ఏర్పరచడంలో ఉద్దేశం. ఈ వేదిక సభ్యులు నగరంలో వివిధ ప్రాంతాలలో ప్రణాళికా విజ్ఞాన మండలులను ఏర్పాటు చేస్తారు ఉపన్యాసాలూ, గోష్ఠులూ, వ్యాసరచనపోటీలు మొదలైనవి నిర్వహిస్తారు. ఇవి విద్యార్థులకూ, మేధావులకూ కూడా లాభదాయకం కాగలవు.

ఈ సమావేశానికి హాజరైనవారికి ప్రాంతీయోద్యోగి శ్రీ సి.వి.పాచ్. రావు స్వాగతముచెబుతూ ప్రణాళికా పథకాల విజయానికి ప్రజా సహకారం ఎంత ముఖ్యమో వివరించారు. భారత ఆర్థిక శాస్త్ర సంస్థ డైరెక్టరు ప్రొఫెసర్ ఎస్. వి. అయ్యర్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో శ్రీయుతులు జానకీ ప్రసాద్, హబీబ్-ఉర్ రహమాన్, ఎస్. నారాయణస్వామి, పులిజాల హనుమంతరావు, పి ఎల్. భండారి, పోతుకూచి సాంబశివరావు, కె. ఎస్. సుబ్రహ్మణ్యము, యధ్‌వీర్, అబీదలీఖాన్, దామోదర్‌రావు, టి. ఎల్. సూర్యనారాయణరావు, ఎస్. కృష్ణశాస్త్రి, శ్రీమతులు రోడామిస్త్రి, గీర్వాణి సోమసుందరం, శారద, బోహాగిడియన్.

శ్రీయుతులు ఎన్. నరోత్తమరెడ్డి, డి. రామానుజరావు, ఎస్. చిన్నాదురై, ప్రొఫెసర్ అబ్దుల్ ఖాదర్, అక్బర్ అలీఖాన్ పార్లమెంటుసభ్యులు యీ సమావేశానికి హాజరుకాలేకపోయిన తదితరులు యీ వేదిక సభ్యులుగా వుండడానికి తమ అంగీకారం తెలియజేశారు.

దీనికి నియమ నిబంధనావళిని రూపొందించడానికీ, వచ్చే మూడు నెలలకూ కార్యక్రమాలు సూచించడానికీ క్రింది సభ్యులతో ఒక ఉపసంఘం ఏర్పడింది. శ్రీయుతులు జానకీ ప్రసాద్, అబీదలీఖాన్, యధ్‌వీర్, పి ఎల్. భండారి, సాంబశివరావు, దామోదరరావు, శ్రీమతులు రోడామిస్త్రి, శారద, శ్రీ డి. కృష్ణరావు (సమావేశ కర్త).

టాగూర్ శతజయంత్యుత్సవం

ఖమ్మంలో

ఖమ్మంమెట్టు, సెప్టెం 6

స్థానిక విజ్ఞాన నికేతన గ్రంథాలయములో యీ నెల 9న రవీంద్రనాథ టాగూర్ శతజయంత్యుత్సవం ఖమ్మంమెట్టు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ శ్యామ్సన్ రామకృష్ణయ్య అధ్యక్షతన జరిగినది. విజ్ఞాన నికేతన గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ సుగ్గల అక్షయలింగం గుప్త అధ్యక్షులను ఉపన్యాసకులను సభాపరిచయంచేసి వేదికమీదకు ఆహ్వానించిరి. తదుపరి వందేమాతరం ప్రార్థనతో సభాకార్యక్రమము ప్రారంభమయినది. స్థానిక కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ యడవల్లి ఆదినారాయణ రవీంద్రుని సర్వతోముఖవైదుష్యాన్ని గూర్చి చెప్పుచు ఆయన సౌందర్యోపాసన, సౌందర్య విపాసనలను గూర్చి వివరించినారు. తదుపరి విశ్వకవి రవీంద్రుని విశ్వప్రేమైక తత్వాన్ని గూర్చి పరంజ్యోతి పరమాత్మ స్వరూపాలు ఎడల వారి నమ్మికను, పునర్జన్మ ఎడల వారి విశ్వాసాన్ని సోపపత్తికంగా వివరించారు శ్రీ ఆదినారాయణగారు. వారి అనంతరం స్థానిక జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీయం. హీరాలాల్ మోరియా స్థానిక పురపాలక సంఘ సభ్యులు శ్రీ గెల్లా కేశవరావు, శ్రీ ఎ. రామచంద్రరావు, శ్రీ ఠాకూర్ గారిని గూర్చి ఉపన్యసించినారు. శ్రీ యర్రం విశ్వనాథగుప్త, శ్రీ నాగుబండి సత్యనారాయణ తమ కవితను పఠించారు. అధ్యక్షుల అంతోపన్యాసానంతరము గ్రంథాలయ కార్యదర్శి శ్రీ కారం శెట్టి నరసయ్య వందన సమర్పణతో సభ ముగిసినది. ఈ సందర్భములో వివిధ పఠితలు గ్రంథాలయమునకు సుమారు 270 రు. విలువచేసే 108 గ్రంథాలు బహూకరించినారు. అట్టి వానిలో టాగూర్ సారస్వతానికి చెందినవి 65 కలవు, ఈ సందర్భములో శ్రీ వై. యన్. ప్రెస్ అధిపతులు రవీంద్రుని చిత్రపటములను సదస్యులకు పంచి పెట్టారు.

సమితికివ్యతిరేకంగా యుద్ధం చేయాలి

ఉద్రిక్త పార్లమెంటుసమావేశంలో డిప్యూటీల అభ్యర్థన

ఎలిజబత్‌విల్, సెప్టెంబర్ 6

కాంగో దేశానికున్న ప్రమాదాన్ని చర్చించేందుకై ప్రెసిడెంట్ మొయిస్ షోంబే పిలిచిన ఉద్రిక్త పార్లమెంటు సమావేశంలో కటాంగా డిప్యూటీలు గతరాత్రి సమితికివ్యతిరేకంగాయుద్ధం చేయాలని కోరారు.

అంతకు ముందు ఒక సమితి సైనిక వైద్యశాలకు, ఒక కారుకు నిప్పంటించిన ఆఫ్రికా యువకులగుంపును చెదరగొట్టేందుకై కటాంగా పోలీస్ గాలిలోకి ప్రేల్పులు జరిపింది.

సమితిని యీవరకే యెన్నోపర్యాయాలు మన్నించుటజరిగిందనియికపై సమితి చర్యలను సహించేది లేదని కటాంగావిదేశీయాంగమంత్రిడిప్యూటీలకు చెప్పారు.

ప్రజాసమక్షాన ప్రభుత్వం నిర్ణయించుటకు ముందు ప్రజా ప్రతినిధుల సభ అభిప్రాయాలను తెలుసుకొనుట జర్గుచున్నందున డిప్యూటీల కోరిక విషయమయి ఓటు జరుగదని సభాధ్యక్షులు ప్రకటించారు.

ఒక డిప్యూటీ ఆవేశంతోలేచి ఒక తుపాకి గుండును చూపుతు దీనిని ప్రయోగించుటకు రయిఫిల్ యివ్వకున్న సమితి సైనికునిపైవిసరికొడతానని ప్రకటించినపుడు సభలో హర్షధ్వానాలుమిన్నుముట్టాయి. కటాంగా సమితికి వ్యతిరేకంగా యింత వరకు సైనిక ప్రయోగంచేయలేదని విదేశీయాంగ మంత్రి తెలువగా "యెందుకు? యెందుకు?" అని ప్రశ్నల వర్షం కురిసింది.

శిరుపురం మాధ్యమిక పాఠశాల

వికారాబాద్, సెప్టెం 6

వికారాబాదు తాలూకాలోని శిరుపురం గ్రామ మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలో విద్యాభివృద్ధి గావించుటకు బదులు వైద్యాభివృద్ధికి కృషిచేస్తూ బడిని అధోగతిపాలు చేయుచున్నాడని తెలుస్తున్నది.

బడి సమయములో బాలబాలికలకు విద్య బోధించుటకు బదులుగా రోగిష్ఠులి చికిత్సచేయుచు విద్యను రాసురాను నశింప చేయుచున్నాడని ఈ గ్రామస్థులు తెలుపుచున్నారు.

హైదరాబాద్ రాక

మీ బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైదరాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-30గం॥) 11 తేది ఉ॥ 7-30 నుండి 12-30, సా॥ 4-0 నుండి 6-0 గం॥ తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

10 వ సంయుక్త వారం:

సంగీతం: పెండ్యాల.

తా॥ ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, కమలాకుమారి.

సాగర్-హైదరాబాద్. 2-00, 6-00, 9-30 గం॥

అలంకార్-సికింద్రాబాద్. ఆటలు: 6-15, 9-30 గం॥

రామా వరంగల్. మోహన్ నిజామాబాద్.

—విజయ విడుదల.

8 వ సంయుక్త వారము

ఎ. వి. ఎమ్స్:

ఛాయ

(హిందీ)

ప్రభాత్-హైదరాబాద్. నేడు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

ప్యారడైజ్-సికింద్రాబాద్. నేడు 2 ఆటలు: 6-15, 9-30.

(Bahar)

పెట్టుబడికి తగిన లాభమొసంగునట్టి సదవకాశము

నేడు ఉ॥ 11-0 గం॥ గొప్ప వేలం

నగరములో ప్రముఖ వ్యాపార కేంద్రమైన సుల్తాన్‌బజార్‌లో హస్మత్‌గంజ్ సిమెంట్ రోడ్డు ప్రక్కన ఒకటి, రెండంతస్తులు 11 భాగములు గలిగినట్టి బంగ్లాను

పై భవనమును 11 విడిభాగములుగా చేయబడి వీటిలో షాపులు, నివాస గృహములు, గోదాములకు తగియున్నట్టి వాడిన ఎక్కువపాటదారు పేర అమ్మబడును.

వివరములుగల కరపత్రములు పంచిపెట్ట బడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

దివాన్‌దేవిడి, హైదరాబాద్.

ఫోన్: 5111

నేటి రాత్రి నేటి రాత్రి

నిలిపాండక్స్ వారి

నరలక్ష్మి నిలయం

(తెలుగు)

తా॥ కాంతారావు, రాజనాల, బాలకృష్ణ, ముక్కామల, సత్యనారాయణ, కృష్ణకుమారి, మీనాకుమారి, అదోనిలక్ష్మి, అన్నపూర్ణ.

దీపక్ మహల్-హైదరాబాద్. 3 ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

చిత్రా-సికింద్రాబాద్. 2 ఆటలు: 6-15, 9-30 గం॥

మార్కండేయ-వరంగల్.

గమనిక:- దీపక్ మహల్-హైదరాబాద్ లో ప్రతిరోజు 3 ఆటలు.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

మీ గమనిక కొరకు పట్టిక

క్రమ నెం.	ఆస్తి	ప్రదేశము	భూమి విస్తీర్ణము చ॥ గ॥	కట్టుబడి పూర్తి విస్తీర్ణం చ॥ గ॥	కట్టుబడి విధానము	వయస్సు సంవత్సరాలు	ఇవ్వ వలసిన మొత్తం రు.	ప్రస్తుతము అద్దెరు.	ఇతర వివరములు
1.	బంగాళ	అనిఫ్‌నగర్	4,405	8,969	R. C. C. M. T. Z. S.	8	1,29,500	500/-	బేరము ఉన్నది.
2.	,,	హిమాయత్‌నగర్	1,000	4000 G.F. 3000 F.F.	R. C. C.	15	90,000	550/-	,,
3.	,,	,,	1100	4000	R. C. C.	10	75,000	200/-	,,
4.	,,	,,	800	3000	M. T.	20	45,000	200/-	,,
5.	,,	కాచిగూడ, నింబోలిఅడ్డ	600	3000	S.A.&M.T.	25	40,000	250/-	,,
6.	,,	,,	600	2500	S.A &M T.	25	35.000	200/-	,,
7.	,,	గోషామహల్ కుంట	900	4000	M.T.&Z.S.	30	50,000	200/-	,,
8.	,,	సీతారాంపేట	900	4000	M. T.	40	30,000	100/-	,,
9.	,,	ఖైరతాబాద్	2000	3667	M.T., S. A. Ma. T.	30	45,000	200/-	,,
10.	,,	సిద్దెంబర్ బజార్	425	1500	S. A.	25	50.000	300/- (ఖాళీగా స్వాధీనం)	భూమి విలువ సుమారు 100/- చ॥ అ॥
11.	బంగాళ (తిరిగి మ్మరమతు చేయబడినది)	సిద్దెంబర్ బజార్ బట్టల దుకాణం లైను	600	3000	M. T.	40	40,000	400/- (ఖాళీగా స్వాధీనం)	భూమి విలువ సుమారు 50/- చ॥ గ॥
12.	బంగాళ	బంజారా హిల్స్	700	2467 G.F. 1681 F. F.	S. A. & R. C. C.	15	30,000	150/- (ఖాళీగా స్వాధీనం)	బేరము లేదు. మధ్య తరగతులకు ఉపయోగము.
13.	ఇల్లు (మరమ్మతు చేయబడినది)	ఈసామియాబజార్	400	2000	M. T. C. T.	30	20,000	100/-	బేరము ఉన్నది.
14.	పాత దేవిడి	ఈసామియాబజార్ దగ్గర	2000	7000	M. T.	80	70,000	200/-	విభాగాలుగా అమ్మవచ్చు. భూమి విలువ రు. 25/- చ॥ గ॥
15.	చిన్న ఇల్లు	ఖైరతాబాద్	275	450	M. T.	2	12,000	110/- (ఖాళీగా స్వాధీనం)	
16.	పాత ఇల్లు	త్రూప్ బజార్	2000	—	—	—	60,000	—	నాలుగు చిన్న ఇల్లు కట్టు కొనుటకు స్థలం.
		-:మల్లీలు:-							
17.	మూడు మల్లీలు మరియు ప్లాట్	సిద్దెంబర్ బజార్, మైన్ రోడ్	310	1800	S. A.	20	65,000	350/-	నిఖరం.
18	,,	,,	190	1710	S. A.	20	50,000	200/-	నిఖరం.
19.	నాల్గు మల్లీలు మరియు ప్లాట్	సిద్దెంబర్ బజార్, బట్టలదుకాణముల లైను	225	2250	M. T.	25	40,000	250/-	బేరము ఉన్నది.

వ్యాజ్యములకు ఎట్టి సంబంధము లేకుండాఉన్న స్వస్థిరమైన చిరచరాస్తులను పొందదలచిన వారందరు ముఖ్యముగా గమనించవలెను. మీ ఆదాయము మీ రసజ్ఞతను అనుసరించి మీ ఇష్టమైనవి ఎన్నుకొన వచ్చును. మేము మా ఆఫీసువద్ద మీకు సరియైనసేవ చేయుటకు ఎల్లప్పుడు సంసిద్ధులము.

ప్రతిరోజు సా॥ 5-30 గం. నుంచి 6-30 గంటల వరకు ఎవరుగాని తనఖీ చేయదలచినను లేక వివరములు పొందదలచినను సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్ కార్యాలయములో స్వయముగా సంప్రదింపులు జరుపవచ్చును.

ఎవరుగాని వారి చిరచరాస్తులను సరియైన ధరలకు అమ్మదలచిన, సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్ వారు సేవచేయుటకు సంసిద్ధులు.

మీ అభిమానులు:- **సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్**

లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్ హైదరాబాద్ (

పి. వి. వి. ఎస్. ఎమ్. ప్రొడక్షన్స్

భట్టి విక్రమార్క

(తెలుగు, అరవము భాషలు)

డిస్ట్రిబ్యూషన్ హక్కులు

నిజాం రాష్ట్రమునకుగాను పి. వి. వి. ఎస్. ఎమ్. ప్రొడక్షన్స్ (మద్రాసు) వారి నుండి

5-9-61 మొదలు మేము తీసుకొనియున్నాము.

ఖాతాదారులు, ప్రదర్శకులు, మిత్రులు సంప్రదించకోరుచున్నాము:

పి. వి. వి. ఎస్. ఎమ్. పిక్చర్స్

మోషన్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్స్

8093, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

నేటి రాత్రి

దీప్ భోస్లా వారి:

బట్వారా

తా॥ నిరూపరాయ్, ప్రదీప్‌కుమార్, రెహమాన్, శశికళ, జవహర్ కౌల్, జీవన్, లీలాచిట్నీస్, జగ్‌దీప్ సేథి, వాన్తి, వి. గోపాల్ (నూతననటుడు)

బిజ్లీ- హైదరాబాద్

ప్రకాష్- మంగళ్ హాట్

ఆటలు: 6-15, 9-30 గం॥

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేడే చూడండి!

యస్. డి. నారంగ్స్:

మోడర్న్ గర్ల్

తా: ప్రదీప్‌కుమార్, సయీదా ఖాన్, నళిని ఛోంకర్, జానీవాకర్.

సంగీతం: రవి.

బసంత్- హైదరాబాద్.

3 ఆటలు: 3-30, 6-30, 9-30

అజంతా- సికింద్రాబాద్.

2 ఆటలు: 6-30, 9-30.

మరియు

హనుమాన్- రాయ్‌చూర్

మెజిస్టిక్- జాల్నా

ఫేరోజ్- పర్భనీ

మూవీస్ ప్రైవేట్ లి., విడుదల.

రేపు 2-0 నుండి మ్యాట్నీతో ప్రారంభం!

సమష్టి కుటుంబాలలో కలిగే ఈర్ష్యలు, స్పర్ధలు వాటివలన కలిగేదుష్ఫలితాలను చక్కగా నిరూపించిన చిత్రం!

శ్రీ సారథి స్టూడియోస్ వారి:

కలసివుంటే కలదు సుఖం

దర్శకత్వం: తాపీచాణక్య.

ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, హరనాథ్, గిరిజ, హేమలత, సూర్యకాంతం.

కమల్ ప్యారడైజ్ హైద్రాబాద్. శ్రీనివాస్ సికింద్రాబాద్. వరంగల్.

ఆటలు: 2-00, 6-00, 9-30 గం॥

—నవయుగ.

నగర వార్తలు

నిజాంకాలేజీ" మేగజైన్"

సంపాదకవర్గం

నిజాంకళాశాల ప్రచురించే "కాలేజియన్" (పత్రిక) మ్యాగజైన్ 1961-62 సంపాదకవర్గానికి ఈక్రిందివారలు ఎన్నికయినారు: ప్రధానసంపాదకులు కుమారి జస్టీర్, సంపాదకుడు శ్రీ జి.ఆర్. పట్వారి, జాయింట్ ఎడిటర్ శ్రీ బి. కుమార్, మహిళా సంపాదకురాలు కుమారి షీలాబర్నీ.

ఆర్టుసిల్కు నూలు కోటాలు

రాష్ట్ర చేనేత కార్పొరేషన్ దిగుమతి చేసుకొనే ఆర్టుసిల్కు నూలు కోటాల కొరకు ఆంధ్రప్రదేశ్‌లోని సిల్కు మగ్గాలుగల చేనేత మాస్టర్ వీవర్స్ సహకార సంఘాలు డిప్యూటీ రిజిస్ట్రారుద్వారా చేనేత శాఖా డైరెక్టర్ కార్యాలయానికి దరఖాస్తులు పంపుకోవడానికి గడువు 1961 సెప్టెంబర్ 4 వ తేదీనుంచి 1931 సెప్టెంబరు 13 వ తేదీ వరకు పొడిగించబడినట్లు చేనేతశాఖాధికారి రెక్టర్ ప్రకటిస్తున్నారు

మళ్ళీ గడువు పొడిగింపు జరగదని కూడా ఆయన తెలుపుతున్నారు.

ఏలియాబాదులో కృష్ణజయంతి

ఏలియాబాదు స్టడీ సర్కిల్ ఆధ్వర్యాన గత శుక్రవారంనాడు కృష్ణజయంత్యుత్సవం జరిగింది. కార్యక్రమానికి శ్రీ పి. యాదవరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో ప్రార్థనలు, పూజాగీతోపన్యాసాలుసాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

వ్యాసరచన వక్తృత్వ పోటీలు

నారాయణగూడలోనిరెడియంట్ రీడింగ్‌రూమ్ పంచమ వార్షికోత్సవ సందర్భమున మాధ్యమిక, ఉన్నత, కళాశాల విద్యార్థి, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు సెప్టెంబరు 10 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు రీడింగురూమ్‌నందు నిర్వహిస్తున్నారు.

పై పోటీలలో పాల్గొన దలిచిన విద్యార్థి, విద్యార్థినులు సాహిత్య విభాగ కార్యదర్శిని శ్రీమతి ఎం.సి. లక్ష్మీకాంతంతో సంప్రతించి వివరాల తెలుసుకోవచ్చును.

కేశవగిరి యువజన సంఘం

కేశవగిరి యువజన సంఘానికి జరగిన ఎన్నికలలో సంస్థ కార్యవర్గానికి యీ క్రింది వారు ఎన్నికయినారు. సలహాదారు శ్రీ యస్. కృష్ణారెడ్డి. అధ్యక్షులు శ్రీ యస్. జిలానీ, ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. జగన్నాథం, శ్రీ జి. నిలకంఠం, కార్యదర్శి శ్రీ జి. విశ్వనాథం, కోశాధిపతి శ్రీ యం. పాపయ్య, ఉపకోశాధిపతి శ్రీ టి. సత్యనారాయణ, స్పోర్ట్సు కార్యదర్శి శ్రీ వి. నారాయణ గుప్తా, ఉపకార్యదర్శి (స్పోర్ట్సు) శ్రీ యస్. గోపాల్, గ్రంథాలయ కార్యదర్శి శ్రీ ఎం.ఎల్. నారాయణ, గ్రంథాలయ ఉపకార్యదర్శి పి. యాదవదాసు, యింకా కొంత మంది సభ్యులుగా ఎన్నికయినారు.

...—

దేవరకొండ తాలూకాలో పంటల పరిస్థితి

దేవరకొండ, సెప్టెం 6

దేవరకొండ తాలూకాలో ఈసంవత్సరము సజ్జ, జొన్నలు మునురువలన ఎండలు లేనందున పంటలు నష్టమైనవి. ఆముదాల పంటకు దానరిపురుగుతగిలి చాలా నష్టపెట్టుచున్నది. జిరాయతీవారు కోఆపరేటివ్ సొసైటీవారు ఎండెక్స్ అధికముగా సరఫరా చేస్తున్నారు. ఇప్పటివరకు చెరువులలోకి, కుంటలలోకి తగినంతగా నీరురాలేదు. కొన్ని చెరువులలో కుంటలలో నీరు అసలే లేదు. ఈ పరిస్థితిచూచి రైతులు ఆందోళన చెందుచున్నారు. ఈ సందర్భంలో నల్లగొండజిల్లా కలెక్టరుగారు గ్రామాల పర్యటన చేయుచు ఖరీఫ్ మరియు రబ్బీ పైరులస్థితిని చూశారు. రైతులతోకలిసి ముచ్చటించారు. కలెక్టరుగారు ప్రభుత్వంచే తగు సహాయము చేయబడుతుందని హామీ యిచ్చారు.

సర్వేపార్టీ సబ్ డివిజన్

దేవరకొండ తాలూకా రైతులు విజ్ఞప్తిలో సర్వేపార్టీ సబ్‌డివిజన్ ఆఫీసును ప్రభుత్వం నల్లగొండ జిల్లాకు మంజూరుఇచ్చినందున దానిని సూర్యాపేటలో ఏర్పాటు చేసినట్టు తెలుస్తున్నది. సర్వేపార్టీఆఫీస్ మొత్తం నల్లగొండజిల్లాలోసర్వేచేయవలసిఉండుచు సూర్యాపేటతాలూకాకు దేవరకొండ తాలూకా చాలా దూరము ఉన్నందున దేవరకొండ తాలూకా రైతులు సర్వేపార్టీ ఆఫీస్‌ను సూర్యాపేటకు బదులు నల్లగొండ జిల్లా స్థానికములో పెట్టడానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గారికి మనవి చేసుకున్నట్లు తెలిసినది. ఈ విషయమై ప్రభుత్వము వారు తగుశ్రద్ధతీసుకోగలరని ఇక్కడి రైతులు కోరుతున్నారు.

గ్రామవార్తలు

గ్రామసహాయకుల శిక్షణా శిబిరం

నారాయణపురం, సెప్టెం 6

పంచాయతి సమితి, నారాయణపురం ఆధ్వర్యమున ది. 29 ఆగస్టు నుండి 31 వరకు 3 రోజులపాటు పుట్టపాక సర్కిల్‌లోని జనగామ గ్రామములో 4 వ గ్రామ సహాయక శిక్షణ శిబిరము యేర్పాటు చేయబడినది. శ్రీ మాధవరెడ్డి, సర్పంచ్, గ్రామ పంచాయతి జనగామ ఈ శిబిరప్రారంభోత్సవముజరిపి జాతీయపతాకమును ఆవిష్కరించిరి; 40 మంది లంబాడీలు ఈ శిబిరములోనే శిక్షితులైయుండుట ఈ సమితిలో రెండవ నిదర్శనము.

రెండవదిన కార్యక్రమమునకు ప్రారంభోత్సవము జరుపుచు సమితి మండలాభివృద్ధి అధికారియగు శ్రీ రామరెడ్డిగారు గ్రామ సహాయకుల శిక్షణోద్దేశ్యమును కార్యరూపములో పెట్టి ఈ నూతనవ్యవస్థతో సహకరించి దేశోద్ధరణ గావించు బాధ్యతగలవారు గ్రామ సహాయకులని వక్కాణించిరి. శ్రీ యుతులు వి. విశ్వం; లక్ష్మణ కుమార్; నారాయణరెడ్డి, మొహ్మద్ సర్వర్; మొయినుద్దీన్ సత్యనారాయణ గారలు తమతమ విషయములలో శిక్షణ గరపిరి. 68 మంది సుశిక్షితులయిన ఈ శిబిరము శ్రీ సయ్యద్ ఇబ్రహీం గ్రామ సేవకుని కృతజ్ఞతతో సమాప్తమయ్యెను. ఆరాత్రి బాలజాలి కలచే "పల్లె ప్రజలు" అను నాటిక ప్రదర్శింపబడెను.

—

భువనగిరిలో జనసంఘ సభ

భువనగిరి, సెప్టెంబరు 6

ఇచ్చట నల్లగొండ జిల్లా కార్యకర్తలు అభిమానులు శ్రీ గుండవరపు సత్యనారాయణగారి అధ్యక్షతన ఈ మధ్య సమావేశమయ్యారు. తెలంగాణా జనసంఘ కార్యదర్శి శ్రీ ఎ. లక్ష్మీనారాయణగారు జనసంఘ ఆవతరణ ఆశయములను వివరించారు. భారతీయ జనసంఘం అఖండ భారతనిర్మాణానికి కృషిచేయగలదనియు దేశసమైక్యతే జనసంఘ ఆశయమని అన్నారు. శ్రీ నెహ్రూగారి విదేశాంగ విధానము మన దేశానికి ఏ మాత్రము లాభముకాని గౌరవముకాని చేకూర్చలేక పోయినదన్నారు. పైగా నేటివరకు గోవాను విముక్త పరచలేకపోవుటను తీవ్రంగా ఖండించినారు. పంచవర్ష ప్రణాళికలు నిర్మాణాత్మకంగా నుండవలెననియు వందల కోట్ల ఋణములపయి ఆధారపడి తృతీయ ప్రణాళికను రూపొందించుటయుగర్హించారు. జనసంఘంలఘుపరిశ్రమలను ప్రోత్సహిస్తుందనియు, ప్రభుత్వము వ్యాపారము నిర్వహించుటను కీలక పరిశ్రమలు వినా తదితర పరిశ్రమలను జాతీయము చేయుటను తీవ్రముగా విమర్శించారు.

రెండు ప్రణాళికల అనంతరము ప్రపంచమంతటా ధాన్యము కొరకు భిక్షాటనచేసే దివాళాకోరుస్థితిని తీవ్రముగా విమర్శించినారు. జనసంఘము భూకమతాల పరిమితిని ఆహ్వానిస్తోంది కాని సహకార, ఉమ్మడి వ్యవసాయ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. రయితులకు బహుళార్థకంగా ఉపయుక్త సేవయే సేవా సహకార సంఘములను విరివిగా నెలకొల్పుటయే జనసంఘ ఆశయమన్నారు.

తదుపరి శ్రీ సత్యనారాయణగారు ప్రసంగిస్తూ జనసంఘం నల్లగొండ జిల్లా నాలుగు శాసనసభా స్థానములకు ఒక లోకసభా స్థానమునకు అభ్యర్థుల నిలుపగలదన్నారు.

—

యువ కర్షక మండలి ప్రారంభోత్సవం

నారాయణపురం, సెప్టెం 6

పంచాయతి సమితి నారాయణపురం ఆధ్వర్యమున ది. 31-8-61 నాడు శ్రీ వి. విశ్వం సాంఘికవిద్యా వ్యవస్థాపకులచే ఒక యువ కర్షక మండలి 22 మంది సభ్యత్వముతో జనగామ గ్రామమున స్థాపింపబడినది. సర్పంచ్ శ్రీ మాధవరెడ్డి దీని ప్రారంభోత్సవము జరిపి భావిభారతమునకు కాబోవు పౌరుల బాధ్యతలను గూర్చి ఉపన్యసించిరి.

శ్రీయుతులుకృష్ణారెడ్డి, జంగయ్య, రాములు క్రమముగ అధ్యక్ష, ఉపాధ్యక్ష మరియు కార్యదర్శి పదవులకు ఎన్నికైరి. శ్రీ సయ్యిద్ ఇబ్రాహీం సదస్యులకు కృతజ్ఞతలర్పించిరి.

—

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా వారోత్సవం

రామాయంపేట, సెప్టెంబర్ 6

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా వారోత్సవము దొంగల ధర్మావరము గ్రామములో 26-8-1961 నాడుజరుపబడినది. బాలబాలికలు, ప్రజలు ఊరేగింపుగా గ్రామమంతయు తిరిగి ఆరు నుండి ఏడుసంవత్సరముల బాలబాలికలను పాఠశాలకు పంపుటకు విజ్ఞప్తి చేసిరి. ఊరేగింపు అనంతరము సమావేశం ఏర్పాటుచేసి ప్రజలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను గూర్చి వివరముగా తెలిపిరి.

తెలుగు ఉర్దూభాషలు అభివృద్ధి చెందాలి

ఉర్దూగ్రంథా విష్కరణ సభలో శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు సలహా

హైద్రాబాదు, సెప్టెంబర్ 6

తెలుగు ఉర్దూభాషల మధ్య సన్నిహిత సంబంధాలను నెలకొల్ప వలసిన అవసర మెంతైనా వున్నదని రాష్ట్ర శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నిన్న హిమాయత్ నగర్ లోని ఉర్దూహాల్‌లో జరిగిన ఉర్దూగ్రంథా విష్కరణ సభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

నిన్న ఆవిష్కరించబడ్డ (ఉర్దూ) గ్రంథాలను ప్రముఖ ఉర్దూ రచయితలు శ్రీయుతులు మక్దూం మొహియొద్దీన్ సులేమాన్ అరిబ్ ప్రభృతులు రచించారు.

సభాపతి శ్రీ కాళేశ్వరరావు చేసినప్రసంగంలో శ్రీమక్దూంమొహియొద్దీన్‌ను కీర్తిశేషులు శ్రీమతి సరోజినీనాయుడు తనకు పరిచయం చేసిందని తెలియచేశారు. ఈ రాష్ట్రంలో తెలుగు ఉర్దూ భాషలు ప్రముఖ స్థానమలంకరించాయనిప్రతి రాష్ట్రంలో నుండ ఒక భాషను మాత్రమే గుర్తించటం జరిగిందని, ఇక్కడ మృదువైన యీరెండు భాషలను గుర్తించటమే కాక ఉర్దూభాషను కూడ రెండవ అధికార భాషగా ప్రభుత్వం పేర్కొనటం గర్వించ దగ్గ విషయమని ఆయన అన్నారు. తెలుగు ఉర్దూ అకాడమీ చేసిన కృషిని తెలుసుకొని ప్రధాని శ్రీ నెహ్రూ చాలా ఆనందించారని శ్రీకాళేశ్వరరావు తెలియచేశారు.

ఈరెండు భాషల ద్వారా హిందూ ముస్లింల మధ్య సాహిత్య సాంస్కృతిక ప్రతినిధులుగా అన్యోన్య సంబంధాలు పెంపొందేందుకు యివి కవలలు వలె ప్రగతి పథంలో పురోగమించుటకు అనువైన అవకాశాలు కల్పించ వలసిన అవసర మున్నదని చెబుతూ సాహిత్య కృషిచేసిన యీయిద్దరు కవులను అభినందించారాయన.

తర్వాత సయ్యద్ ఆలం కుష్మీరి, సాహిద్ సిద్దికీ అక్తార్ హసన్ ప్రసంగించారు. అనంతరం శ్రీమక్దూం మొహియొద్దీన్ చేసినఉపన్యాసంలో ఉర్దూనుగురించి మాటలు చెప్పిన శ్రీ కాళేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపి యితర రాష్ట్రములు కూడ ఉర్దూ గుర్తింపువిషయంలోఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదర్శంగాతీసుకోవాలన్నారు.

.....

స్వామి సీతారాం స్మారక భవనము

రేపల్లెలో నెలకొల్పాలి

రేపల్లె, సెప్టెంబర్ 6

శ్రీగొల్లపూడి మల్లికార్జున శాస్త్రి రేపల్లెనుంచి యిలావ్రాస్తున్నారు.

రేపల్లె గ్రామములో స్వామి సీతారాంగారు జన్మించినారు. సదరు ప్రదేశములో రాష్ట్ర ప్రభుత్వం స్థలమును కొని భవనమునిర్మించి ఆరోగ్య సదనముగాను. పత్రికా పఠనాలయంగాను, యోగాసనములకు ఉపయోగపడు నట్లుగా చేయాలని శ్రీ స్వామి సీతారాంగారు సూచించినది పత్రికా ముఖంగా వివరించుచున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును దీనికై కృషి చేయ వలసినదిగా కోరుచున్నాను.

.....

గ్రామీణ రోడ్ల నిర్మాణ పథకం 1961-62 నిధుల కేటాయింపు

నల్లగొండ సెప్టెంబర్ 6

నల్లగొండ జిల్లా గ్రామీణ రోడ్ల పథకానికి లక్షాపదహారు వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము కేటాయించి ఉండెను. యీనిధిని ఈకార్యక్రమము క్రింద ప్రతి నియోజకవర్గ సమితి, సమితితర ప్రాంతములకు ఒక్కంటికి రు. 6185 పంచుటకు ప్రభుత్వము ఆదేశించింది.

జిల్లాలోని పంచాయతి సమితులకు వాటివాటాను చెల్లించుటకును, సమితితర ప్రాంతాలకు చెందిన వాటాలను జిల్లాపరిషత్ ఆధ్వర్యంలో ఉంచుకొని, ఆయాప్రాంత ప్రతినిధులతో చర్చించ వలసిందిగా జిల్లా పరిషత్ ఒకటవ స్థాయి సంఘం జిల్లాపరిషత్ (ఎక్జిక్యూటివ్) ఇంజనీరు ఆదేశించిరి.

(మా. వి.)

.....

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

రామాయంపేట, సెప్టెంబర్ 6

మడూరు గ్రామములో పాఠశాల హరిజన విద్యార్థులకు మధ్యాహ్న భోజనము ఏర్పాటు 25-8-1961 తేదీన ప్రారంభింపబడెను. ఈ కార్యక్రమము క్రింద ప్రతి రోజు 35 మంది హరిజన విద్యార్థులకు ఉచిత భోజన ఏర్పాట్లు చేయబడినవి. గ్రామ పంచాయతి సర్పంచ్ శ్రీ శివ్వప్పగారు మరియు విద్యా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమములో ప్రత్యేకశ్రద్ధవహించుచున్నారు.

(మొదటి పేజి తరువాయి)

వేళం అభిప్రాయపడ్డది. సమావేశ తీర్మానాన్ని సమితి సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టుటేకాక ప్రతులను అన్ని దేశాల కందజేస్తారట.

నేటి సమావేశాని కధ్యక్షత వహించిన మొరాకో రాజు తటస్థ రాజ్యాల రెండవ సమావేశాన్ని మొరాకోలో జరుపాలని కోరారు.

బెల్‌గ్రేడ్ ప్రతినిధులకు కెన్నడీ స్వాగతం

తటస్థరాజ్యాల సమావేశానంతరం తనతో చర్చలకు రానున్న ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో, మాలి అధ్యక్షుడు కీటాలకు సుస్వాగతంతెలుపుతూ నేడు అమెరికా అధ్యక్షుడు కెన్నడీ తనతో వారు సెప్టెంబరు 12 ప్రాంతాల చర్చలు జరుపవచ్చునని ప్రకటించాడు. సెప్టెంబరు 14నపాశ్చాత్య విదేశాంగ మంత్రుల సమావేశం జరుగనున్నది. సుకర్నో, కీటాలు రేపు వాషింగ్టన్‌కు బయలు దేరారు.

శ్రీనెహ్రూ మాస్కో ప్రయాణం

భారత ప్రధాని శ్రీనెహ్రూనేడు విమానంలో యిచటినుండి మాస్కోకు వెళ్ళారు. యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో, ఇతర యుగోస్లావియానాయకులు విమానాశ్రయంలో వీడ్కోలు ఇచ్చారు. బల్‌గ్రేడ్‌లోని భారత రాయబారి డా॥ జె. ఎన్. ఖోస్లా, దౌత్యాలయ సిబ్బంది కూడా విమానాశ్రయంలో నున్నారు. ప్రధాని గౌరవ వందనాన్ని స్వీకరించుటకు పూర్వం భారత, యుగోస్లావియా జాతీయ గీతాలు ఆలాపించబడినవి.

—

లేఖావళి

వినాయక చతుర్థి పండుగ

ఆర్యా!

వర్తమాన ప్లవనామ సంవత్సరములో రాబోవు వినాయక వ్రతమును గురించి పంచాంగ కర్తలు సెప్టెంబరు 13వ తేదీ అని కొందరూ 14 వ తేదీ అని కొందరూ రెండు విధములుగా వ్రాసిరి. ప్రజలు ఏరోజున వ్రతాచరణ చెయ్యతగునో తెలియక తికమక పడుట సంభవించుచున్నది. యీస్థితిలో విజయవాడ బ్రాహ్మణ యాజ్ఞిక సంఘమువారు ఆంధ్రదేశంలోని సుప్రసిద్ధ జ్యోతిషశాస్త్రజ్ఞులఅభిప్రాయములను తెలుసుకొనగా అత్యధిక సంఖ్యాకులయిన పండితులు భాద్రపద శు 3 లు బుధవారము 13-9-61 తేదీన వినాయక వ్రత మాచరించుట ధర్మసమ్మతమని తెలిపిరి. ఇంకను మహామహులైన దైవజ్ఞులు సందేహమున్నచో ధర్మశాస్త్రములను పరిశోధించి పత్రికా ముఖముగా ప్రచురించ వలసినదిగా ప్రార్థించుచున్నాము.

విజయవాడ 4-9-61 | ఇట్లు

నిమ్మగడ శీతారామయ్య

—

మెసర్స్ కల్వ సూర్యనారాయ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, సెప్టెం 6

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు		
పొలక్కులు. బియ్యం	58-00	59-00
గుజ్జులు ,,	62-50	63-50
నెం 19 నెంబర్లు	58-00	60-00
దొడ్డు బియ్యం	56-50	57-00
గర్కులు	55-00	56-00
నానకరాంలు	60-00	62-80
బంగారుతీగెలు	65-00	67-50
గొట్టెబియ్యం	52-00	53-00
24 నెంబర్లు	65-00	66-00
ఎస్.కె.కె. బియ్యం	52-00	53-00
కొత్తసాంబర్లు	65-00	67-00
పాతసాంబర్లు	66-00	73-00
కుసుమబియ్యం	60-00	62-50
పచ్చజొన్నలు	28-00	30-00
చట్టిజొన్నలు	28-00	32-50
తెల్లజొన్నలు	33-00	36-00
పసుపు	115-00	118-00
కందులు పెద్దవి	40-00	43-00
కందులు చిన్నవి	35-00	36-00
మినుములు	45-00	48-00
సెనగలు	33-00	37-65
పెసలు	34-00	37-70
వులవలు	32-00	33-00
బెల్లం	28-00	35-00
మిరపకాయలు	60-00	130-00
చింతపండు	60-00	95-00
వుల్లిగడ్డ	28-00	35-00
యెల్లిగడ్డ	74-00	85-00
తెల్ల నువ్వులు	94-00	109-00
ఆముదాలు	64-00	67-00
దనియాలు	85-00	95-00
కుసుమలు	44-00	45-00
యిలాతిపల్కు-పెద్దది	115-00	118-00
యిలాతికాయసంబిక	80-00	84-50

భారత తంతి తపాలాశాఖ

ఈ సర్కిల్ యొక్క త్రివుల రిక్రూటింగ్ యూనిట్లలో క్లరికల్ మరియు అలైడ్ కేడర్లలో మ్యాట్రిక్యులేషన్ లేక సమానపరీక్షలో 1. ఇంగ్లీషు, 2. లెక్కలు లేక అర్థమెటిక్స్, 3. జాగ్రఫీ లేక సోషల్ స్టడీస్, 4. హిందీ లేక గుర్తింపబడిన ప్రాంతీయభాష, లేక సంస్కృతములలో పొందిన మార్కులనుబట్టి రిక్రూట్‌మెంట్ చేసుకోబడును.

(2) వేతనపు స్కేలు: రు. 110-4-150-5-175-ఇ బి-6-205-ఇ బి-7-240 మరియు మామూలు అలవెన్సులు కలవు.

(3) 1-7-1961 కి వయస్సు 18 సం॥ నిండియు మరియు 21 సం॥ పూర్తికాకుండా వుండవలెను. అనగా అభ్యర్థి 2-7-1940 మరియు 1-7-1943 (రెండు రోజులు కలుపుకొని) మధ్యకాలమున జన్మించి యుండవలెను. కొన్ని వర్గముల వ్యక్తులకు మరియు నిమ్నజాతులు, కొండతరగతుల వారికి గరిష్ఠ వయఃపరిమితి సడలింపబడును.

(4) అభ్యర్థి దేనిలోనైతే పదవి కోరదలచునో అట్టి రిక్రూటింగ్ అధికారికి నిర్ణీత ఫారములో దరఖాస్తును సమీపమునగల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిద్వారా అందజేయవలెను. దరఖాస్తుఫారములు, సూచన పత్రములను 11-9-1961 నుండి ఏ ప్రధాన తపాలా కార్యాలయము లేక సబ్ పోస్టాఫీసునుండి నగదు రు. 1/- చెల్లించి (నిమ్నజాతులు, కొండ తరగతులవారు 0-25 న. పై.) పొందవచ్చును. మనియార్డర్లు, పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు. దరఖాస్తు రుసుము వాపసు యివ్వబడదు. నిర్ణీత ఫారముతో దరఖాస్తు దానివెంట కోరబడిన డాక్యుమెంట్లతో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికి 30-9-1961 లోపు అందునట్లు పంపవలెను. గడువు తేదీ తరువాత వచ్చు దరఖాస్తులు నిరాకరించబడును.

రిక్రూటింగ్ యూనిట్ల జాబితా		గుర్తింపబడిన ప్రాంతీయభాష	పూర్తిచేయవలసినఖాళీల సంఖ్య		
			ఇతర వర్గములు	నిమ్నజాతులు	కొండ తరగతులు
పోస్టల్ గుమాస్తాలు					
1. ఎస్. పి. టస్	హైద్రాబాద్	తెలుగు/ఉర్దూ/మరాఠి/కన్నడ.	7	2	1
2. ,,	నిజామాబాద్	తెలుగు/ఉర్దూ	11	2	1
3. ,,	వరంగల్	,, ,,	6	2	1
4. ,,	గుంటూరు	,, ,,	10	3	1
5. ,,	కృష్ణాడివిజన్, చిల్కలపూడి,	తెలుగు	20	8	3
6. ,,	తూర్పుగోదావరిడివిజన్, రాజమండ్రి.	,,	1	1	0
7. ,,	పశ్చిమగోదావరిడివిజన్, ఏలూరు.	,,	2	2	1
8. ,,	శ్రీకాకుళం డివిజన్, విశాఖపట్నం.	,,	9	2	1
9. ,,	కడప	తెలుగు/ఉర్దూ	12	1	—
10. ,,	చిత్తూరు	తెలుగు	5	3	1
11. ,,	కర్నూల్	తెలుగు/ఉర్దూ	18	4	1
12. ,,	అనంతపూర్ డివిజన్, కర్నూల్.	తెలుగు/ఉర్దూ	9	3	1
గుమాస్తాలు (ఇంజనీరింగ్)					
1. డి. ఇటి.	విశాఖపట్నం	తెలుగు	6	2	1
2. ,,	గుంటూరు	తెలుగు/ఉర్దూ	2	1	—
3. ,,	విజయవాడ	తెలుగు	7	2	1
4. ,,	హైద్రాబాద్	తెలుగు/ఉర్దూ కన్నడ/మరాఠి	6	2	1
సార్టర్లు (ఆర్. ఎమ్. ఎస్)					
1. ఎస్. ఆర్. ఎమ్. వై. డివిజన్,	విజయవాడ	తెలుగు/అరవం/ఉర్దూ	10	2	2
2. ,,	జడ్. డివిజన్	హైద్రాబాద్ తెలుగు/ఉర్దూ/కన్నడ/మరాఠి	29	13	5
టెలిఫోన్ ఆపరేటర్లు					
1. డి ఇటి	హైద్రాబాద్	తెలుగు/ఉర్దూ	48	9	3
2. ,,	విశాఖపట్నం	తెలుగు	55	12	4
3. ,,	గుంటూరు	తెలుగు/ఉర్దూ	6	2	1
4. ,,	విజయవాడ	తెలుగు	75	14	5
5. డి ఇ పి	హైద్రాబాద్	తెలుగు/ఉర్దూ/కన్నడ/మరాఠి	26	4	3
టెలిగ్రాఫిస్టులు మరియు ఆర్. ఎల్. ఒ. గుమాస్తాలు					
1. టెలిగ్రాఫిస్టులు		తెలుగు/ఉర్దూ/కన్నడ/మరాఠి	36	8	4
2. ఆర్. ఎల్. ఒ. గుమాస్తాలు		తెలుగు/ఉర్దూ కన్నడ/మరాఠి/అరవం	4	1	—
ఎ. ఒ. టి. ఆర్. గుమాస్తాలు					
1. ఎ ఒ. టి. ఆర్. ఒ.	హైద్రాబాద్	తెలుగు/ఉర్దూ/కన్నడ/మరాఠి	30	6	3

పోస్టుమాస్టర్ జనరల్,

హైద్రాబాద్.

ప్రకటన

ది యూనిక్ లోన్ కార్పొరేషన్ (ప్రయివేట్) లిమిటెడ్

12, అప్నాఘర్, కొలాబారోడ్, బొంబాయి-5.

ప్రముఖ చిట్‌ఫండ్ సంస్థ ది యూనిక్ లోన్ కార్పొరేషన్ (ప్ర) లిమిటెడ్‌వారు తమ బ్రాంచి కార్యాలయాల్ని త్వరలో హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో ఏర్పరుస్తున్నామని సంతోషంతో ప్రకటిస్తున్నారు.

బ్రాంచి మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, ఆర్గనైజర్లు, ఏజంట్లు పదవులకై దరఖాస్తులు కోరబడుతున్నాయి. జీవిత భీమా, సాధారణభీమా రంగాల్లో అనుభవంగల వారికి ప్రాధాన్యం యివ్వబడుతుంది. వెంటనే వచ్చి యీ దిగువ పత్రాలో కలవండి:

డైరెక్టర్, రూం నంబర్ 5, తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠీ రోడ్, హైద్రాబాద్. కలియు వేళలు: ఉదయం 10 నుండి 12, మధ్యాహ్నం 3 నుండి 5-30.

కావలెను

కార్యాలయానికై భవనం కావలెను. ఇందుకు సంబంధించిన వారు దయచేసి కలవండి.

(Now Standard)

Edeted Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at th Golkonda Printing Press Hyderada A. P.